TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 94906 17666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 169 | సోమవారం, మే 25, 2026 , | పేజీలు - 08 | వెల : 4/-

### కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

## ఏపీలో అప్రమత్తం




**అమరావతి :** ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక ఎబోలా వైరస్ కేసులు పెరుగుతున్న కారణంగా ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. సూడాన్, కాంగో, ఉగాండాల నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోకి వచ్చే వారికి వైద్య పరీక్షలు జరుపాలని నిర్ణయించింది. విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల పై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించింది.వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్యాధికారులు ఎబోలాపై అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైరస్ లక్షణాలున్న వారిని క్వారంటైన్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఓడరేవులతో పాటు రోడ్డు మార్గాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కాగా ఎబోలాకు గురైన వారికి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, విపరీతమైన వాంతులు, విరేచనాలు, ముక్కు, నోరు, అంతర్గత అవయవాల నుంచి తీవ్రమైన రక్తస్రా వం జరుగుతుందని వివరించారు. కాగా ప్రప ంచ ఆరోగ్య సంస్థ మధ్య ఆఫ్రికాలోని ఉగాం డా,కాంగో దేశాల్లో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటిం చింది. నమోదైన కేసుల్లో దాదాపు 50 శాతం మరణాలు సంభవిస్తుండడంతో వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది.

### చివరి గింజ వరకు ప్రభుత్వమే

# కొనుగోలు చేస్తుంది

- జిల్లా కలెక్టర్లకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచన
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు సూచనలు చేసిన మంత్రి ఉత్తమ్
- దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి తెలంగాణలోనే అని వెల్లడి
- రైతులను మోసంచేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించిన మంత్రి




**హైదరాబాద్ :**రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రులు, శాసన సభ్యులకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాల భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. జిల్లాల నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ సహా కలెక్టర్ల్ స్థానికంగా కొనుగోలు చేసిన వివరాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు.సీఎస్ కృష్ణారావు సైతం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని దేశ చరిత్రలో ఎక్కువ ధాన్యం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతలకు మేలు చేస్తున్న ప్రభుత్వం విధానాలను అందరం కలిసి అవగహన కల్పించాలని చెప్పారు.రైతు అనుకూల విధానాలు : ప్రతిపక్షం చేసే నిరాధార ఆరోపణలను ఖండించాలని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొని 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసామని వెల్లడించారు. మిగిలిన వాటిని వారంలోనే కొనుగోలు చేసేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం మొత్తం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కాదని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతు అనుకూల విధానల వలన పంట ఉత్పత్తి పెరిగిందని వెల్లడించారు.ఇలా ఎప్పుడూ, ఎక్కడా జరగలేదు : రాష్ట్రంలో 8,575 ధాన్యం కొను గోలు కేంద్రాలు ఉన్నాయని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. వ్యవసా య ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా ఎప్పుడూ జరగలేదని వెల్లడించారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ.42 వేల కోట్ల నుంచి రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నా మన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లారీల కొరత ఉందని అధికారులు చెప్తున్నారని దీనికోసం ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులను సూచించామన్నారు.

### ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై పెట్టిన కేసులను తక్షణమే

## ఉపసంహరించుకోవాలి



**హైదరాబాద్ :**జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన, కూటమి ప్రభుత్వం పైన ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు, జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్‌కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టి ంది.ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడు తున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా చేశారు. దాంతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు.ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ పోస్టుపై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

### పాకిస్థాన్‌లోని ప్యాసింజర్ రైలుపై ఆత్మాహుతి దాడి

-24 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు



**పాకిస్థాన్ :** ఒక భయంకరమైన ఆత్మాహుతి దాడి జరిగింది. క్వెట్టా పరిధిలోని చమన్ ఫాటక్ రైల్వేస్టేషన్‌కు అత్యంత సమీపంలో జరిగిన ఈ విస్ఫోటనంలో 24 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులను తీసుకెళ్తున్న ఒక రైలును లక్ష్యంగా చేసుకుని కొందరు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మరణించిన వారిలో అత్యధికులు పాక్ సైన్యానికి చెందిన వారే కావడంతో ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.

### తెలంగాణలో వడదెబ్బతో ఒక్కరోజే

## 51 మంది మృతి.




ఈసారి వేసవి కాలంలో తెలంగాణ రాష్ట్రం కకావికలవుతోంది. కేవలం తెలంగాణ మాత్రమే కాకుండా యావత్ భారత్‌లోని అన్ని రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు.. తట్టుకోలేక పోతున్నారు. భానుడి భగభగలకు ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. ఏదో అత్యవసరాల కోసం మధ్యాహ్నం పూట బయటికి వచ్చిన వారు.. వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురి కావడం.. మరికొందరు ప్రాణాలు విడుస్తుండటం తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఇటీవల వడదెబ్బతో చనిపోతున్న వారి సంఖ్య పెరుగుతుండగా.. అది శనివారం రోజున తీవ్ర స్థాయికి చేరుకుంది. మరోవైపు.. గతంలో వడదెబ్బ తాకి చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50 వేలు పరిహారం అందించగా.. దాన్ని ఈసారి రూ.4 లక్షలకు పెంచినట్లు ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఒక్కరోజే తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 51 మంది వడదెబ్బ బారిన పడి మరణించడం సంచలనంగా మారింది. అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 23 మంది వడదెబ్బకు పిట్టల్లా రాలి మృతి చెందారు. మరోవైపు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 మంది.. ఖమ్మంలో మరో ఏడుగురు.. ఆదిలాబాద్ జిల్లాలో ఐదుగురు, నల్గొండ జిల్లాలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందులో ఒకరు సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లి.. అక్కడే వడదెబ్బకు గురై చనిపోయినట్లు తెలుస్తోంది.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు


## బాంబు బెదిరింపు




**హైదరాబాద్:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం ఒక బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. ఆమ్‌స్టర్‌డామ్ నగరం నుండి శంషాబాద్ వస్తున్న ఒక ప్రయాణికుల విమానంలో బాంబు ఉందంటూ ఎయిర్‌పోర్ట్ అధికారులకు ఒక అనామక ఈమెయిల్ వచ్చింది. ఆ మెయిల్‌లో, విమానం ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యేలోపే ఏ క్షణమైనా బాంబు పేలిపోవచ్చని గుర్తు తెలియని వ్యక్తి హెచ్చరించాడు. దీంతో విమానాశ్రయ అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈమెయిల్ అందిన వెంటనే విమానాశ్రయ భద్రతా సిబ్బంది మరియు బాంబు స్క్వాడ్ రక్షణ చర్యలు ప్రారంభించారు. విమానం రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే, అందులోని ప్రయాణికులను అత్యంత జాగ్రత్తగా కిందకు దించారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసేందుకు ప్రయాణికులందరినీ వెంటనే సురక్షితమైన ఐసోలేషన్ ప్రాంతానికి తరలించారు.ఆ తర్వాత భద్రతా సిబ్బంది విమానం లోపల, ప్రయాణికుల లగేజీల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సుదీర్ఘ సోదాల అనంతరం విమానంలో ఎలాంటి బాంబు లేదా అనుమానాస్పద వస్తువులు లేవని అధికారులు నిర్ధారించారు. ఇదొక తప్పుడు సమాచారమని తేలడంతో ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ నకిలీ బాంబు బెదిరింపు మెయిల్‌పై విమానాశ్రయ అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపారు అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

### జొన్న, మట్టుక్కజొన్న రైతులకు


## గుడ్ న్యూస్.



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. జొన్న, మట్నక్కజొన్న కొనుగోళ్లకు నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరాలను వెల్లడిం చారు. మట్నక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1, 100 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మట్న క్కజొన్న కొనుగోళ్లపై విన్నవిం చినా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు తుమ్మల. రైతుల ను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే ముందుకొచ్చిందన్నారు.రైతులను కాపాడేందు కు కొనుగోళ్లు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరించేందుకు ఇప్పటికే రూ.4000 కోట్లు విడుదల చేశామని.. తాజాగా రూ.1,800 కోట్ల కేటాయింపులతో మట్నొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. భారీ దిగుబడుల నేపథ్యంలో సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. మరోవైపు రూ.1,100 కోట్లతో జొన్న పంట కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సేకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.అలాగే పొద్దుతిరుగుడు రైతులనూ ఆదుకుంటామని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. ఈ మేరకు 25 శాతానికి మించి పంటను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్‌ను

### బంగాళాఖాతంలో పడేస్తారు.



**హైదరాబాద్ :** తెలంగాణలో మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో పడేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో, పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ లేని లోటు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల పార్లమెంట్‌లో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును అవమానించేలా మాట్లాడినా.. ఇటు కాంగ్రెస్, అటు బీజేపీకి చెందిన తెలంగాణ ఎంపీలు కనీసం నోరు విప్పకుండా మౌనంగా ఉండిపోయారని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడినా 'ఫ్యూచర్ సిటీ' అంటూ పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారని, కానీ ఇప్పుడున్న హైదరాబాద్ నగరంలో కనీస సౌకర్యాలు కల్పించే దిక్కులేదని ఆయన ఎద్దేవా చేశారు. ఉన్న నగరాన్ని సరిగ్గా చూసుకోలేని ఇలాంటి నాయకుడు.. ఇక కొత్తగా ఫ్యూచర్ సిటీని ఏం నిర్మిస్తాడని కేటీఆర్ ప్రశ్నించారు. మూసీ నదిని తామే ప్రక్షాళన చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ నిజానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మూసీ ప్రక్షాళన పనులు మొదలయ్యాయని ఆయన గుర్తు చేశారు. మూసీని శుభ్రం చేయడానికి బీఆర్ఎస్ కాలంలోనే అనేక ప్రాంతాల్లో ఎస్‌టీపీలను ఏర్పా టు చేశామని చెప్పాం ు.త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల గురించి కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పూర్తిగా సర్వేల ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు ఇస్తామని ఆయ న వెల్లడించారు.

## ఎల్లంపేట ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి
### ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు



**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడమండలం లోని ఎల్లంపేట ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ఆదివారం ఎల్లంపేట గ్రామంలో ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం సమన్వయ కమిటీ సమావేశం. జరిగింది, ఈసందర్భంగా ఐనాల పరశురాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ,తేదీన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట లోని స్థానిక వివిఎన్ ఫంక్షన్ హాల్ లో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన ఐనాల వారి వందలాది కుటుంబాలతో ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. కేవలం ఐనాల వారి ఐక్యత,విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో చైతన్యం చేసి ఐక్యంగా జ్ఞానం పెంపొందించుకుని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో కలిసికట్టుగా నిర్వహిస్తున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని రాజకీయాలతో ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మొదటగా జనవరి 14న, ఖమ్మం జిల్లా, వైరా మండలం కెజీ సిరిపురం గ్రామంలో సుమారు 400 మందితో నిర్వహించామని రెండవ ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం యల్లంపేటలో నిర్వహిస్తున్నామని, మూడవ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు లో, నాలుగవ సమ్మేళనం ఖమ్మం జిల్లా అమ్మపాలెంలో ఉంటుందని ఈక్రమంలో ఐనాల వారు స్థిరపడిన ప్రతి ప్రాంతంలో షెడ్యూలు ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమానికి ఎల్లంపేట తోపాటు మరిపెడ,చిల్లంచర్ల, ఉగ్గంపల్లి,అబ్బాయిపాలెం, కురవి మండలం నేరడ, మహబూబాబాద్ మండలం కంబాలపల్లి, నెల్లికుదురు మండలం నాగారం, సూర్యాపేట జిల్లా నూతనకల్లు మండలం కుక్కడం, హైదరాబాద్, ఖమ్మం జిల్లా వైరా మండలం కెజీ సిరిపురం,అమ్మపాలెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు,కాకర్ల,శ్రీరాంపురం తోపాటు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన ఐనాల వారు సుమారు పిల్లాపాపలతో ఎనిమిది వందల నుండి వెయ్యి మంది వరకు ఎల్లంపేట వారి ఆత్మీయ సమ్మేళనం కు హాజరవుతారని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ఐనాల వారి ఆడబిడ్డలను కూడా ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు.ఈసందర్భంగా పలు నిర్వహణ కమిటీలను ఏర్పాటు. చేశారు. ఈకార్యక్రమంలో ఐనాల బిక్షం, ఐనాల చిన్న ముత్తయ్య, ఐనాల మైసయ్య, ఐనాల నవీన్, ఐనాల నర్సయ్య, ఐనాల పుల్లయ్య, ఐనాల వీరస్వామి, ఐనాల సురేష్, ఐనాల బాబు, ఐనాల వెంకన్న, ఐనాల రాజేష్, ఐనాల ఉదయ్ ఐనాల కృష్ణ, ఐనాల మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ అధ్యక్షుడు & ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ 60 వసంతాలు పూర్తి;



జగిత్యాలలో టీపీసీసీ కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల ఘన వేడుకలు ఈ రోజు జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సెల్ టీపీసీసీ కన్వీనర్ శైఖ్ చందు పాషా మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని తెలిపారు. రాజకీయ జీవిత ప్రారంభం నుంచి నేటి వరకు ఒకే పార్టీకి విధేయుడిగా ఉంటూ, క్రమశిక్షణ, నిబద్ధత, కష్టపడి ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, యువత మహేష్ కుమార్ గౌడ్ జీవన ప్రయాణం, అంకితభావం నుంచి స్ఫూర్తి పొంది, ఆయన నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని అన్నారు. షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, విద్యార్థి దశలో మహేష్ కుమార్ గౌడ్ కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రతిభావంతుడైన ఫైటర్ అని తెలిపారు. నిజామాబాద్‌లో అనేకమంది యువతకు కరాటే శిక్షణ ఇచ్చి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించారని చెప్పారు. ఆయన వ్యక్తిత్వం, అంకితభావం, పోరాటస్ఫూర్తి ఆ రోజుల్లో యువతలో విశేష ఆదరణ పొందిందన్నారు. అలాగే తాను కూడా కరాటే బ్లాక్ బెల్ట్ సాధించి జగిత్యాల జిల్లాలో కోచింగ్ ఇచ్చిన రోజుల నుంచే మహేష్ కుమార్ గౌడ్ వ్యక్తిగతంగా తెలుసునని తెలిపారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఆయనతో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు గర్వకారణమని, ఆనందకర విషయమని పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వం, స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ జన్మదిన




వేడుకల్లో జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గండంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ చైర్మన్ నాగభూషణం , మాజీ మున్సిపల్ చైర్మన్ అలవాలా జ్యోతి లక్ష్మణ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్ , టౌన్ ప్రెసిడెంట్ కొత్త మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్ 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీ పట్ల చూపుతున్న అంకితభావం, విధేయత, క్రమశిక్షణ, నిరంతర సేవలను నాయకులు ప్రశంసిస్తూ, ఆయన నాయకత్వం తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అధికారుల కనుసన్నల్లోనే మట్టి దందా ?
## అక్రమంగా "మొరం తరలింపు" పట్టించుకోని అధికారులు



**ఖానాపురం మే24 (నమస్తే భారత్ న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలోని బుధరావుపేట, వజీనపెల్లి శివారు ప్రాంతాలలో అక్రమంగా మొరం తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మట్టి వ్యాపారం చేసే కొందరు వ్యక్తులు ఇష్టారీతిగా మొరం తవ్వి విక్రయిస్తూ, చెట్లను నరికివేస్తూ పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్నారు. మట్టి దందా వ్యవహారంలో కొంతమందితో మైనింగ్, రెవెన్యూ అధికారులు, పోలీస్ కిందిస్థాయి సిబ్బంది ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి దందాలో 9మందిని గుర్తించిన పోలీసులు ఏప్రిల్ 20న ఖానాపురం తహాశీల్దార్ ముందు బైండోవర్ చేసి లక్ష రూపాయల పూచికత్తుపై విడుదల చేశారు. ఐనప్పటికి ఇటీవల మరల అక్రమంగా మట్టి త్రవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికార యంత్రాంగం నామమాత్రంగా చర్యలు తీసుకున్నాం.మీ పని కానిచ్చేయండి అన్నట్టుగా అధికారుల వ్యవహారశైలి ఉందనిపిస్తోంది. అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్నట్లుగా ప్రాథమిక సమాచారం అందినప్పటికి అటువైపుగా ఏశాఖ అధికారులైన వెళ్ళినట్లుగా లేకపోగా, ముందస్తు సమాచారం అందించి తాత్కలికంగా త్రవ్వకాలు నిలిపివేయండి అంటూ సమాచారం అందిస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓరైతు పామాయిల్ తోటలకు మట్టి తరలిస్తున్నామని చెప్పి మట్టి స్మగ్లర్లు మట్టిని అక్రమంగా ఇతర గృహాలకు, ఓపెన్ ప్లాట్లకు తరలించి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. గతంలో గ్రీవెన్స్‌లో మట్టి స్మగ్లర్ల పైన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అడవి సమీపంలోని పోచారం గుట్ట వద్ద ఏపుగా పెరిగిన చెట్లను, అనేక వన్యప్రాణులకు ఆవాసమైన ఈ ప్రాంతాన్ని కొందరు మొరం మాఫియా ఇష్టారీతిగా నరికివేస్తున్నారు. పర్యావరణం దెబ్బతింటున్నప్పటికి రెవెన్యూ, మైనింగ్, పర్యావరణ అధికారులు, పోలీస్ కిందిస్థాయి సిబ్బంది స్మగ్లర్లతో కుమ్మక్కై తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గుట్టకు పెద్ద పెద్ద గుంతలు తవ్వి మొరం దొంగిలిస్తున్నా ఎవరికీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కుకూతవేటు దూరంలో టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నా ఏ అధికారి పట్టించుకోకపోవడం పలువురు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఇదే రహదారి వెంట మండల అధికారులు కార్యాలయాలకు వస్తుంటారు, అయినా ఎవరు పట్టించుకు



న్న పాపాన పోలేదు. ఒకవైపు ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో పచ్చని మొక్కలు నాటి పెంచుతుంటే , మరోవైపు మొరం మాఫియా చెట్లు నరికి పర్యావరణాన్ని దెబ్బతీస్తోంది. గతంలో దీనిపై ఫిర్యాదులు చేసినా స్మగ్లర్లు యథేచ్ఛగా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగించడం చూసి పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారదకు మట్టి దందాపై స్థానికులు వివరించారు. అందుకు స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఏడీ, స్థానిక ఎంఆర్ఓ సర్వేకు ఆదేశించినా, ఈ రెండు శాఖల నుండి ఎలాంటి చర్యలకు పూనుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూములు, మొరం తవ్వకాలపై ఏడీ ఆధ్వర్యంలో సర్వే బృందంతో కొలతలు చేయించి, అడవి, అసైన్డ్ భూములను స్వాధీనం పరుచుకొని పూర్తిస్థాయి విచారణ జరపాలని పర్యావరణవేత్తలు స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నమస్తే భారత్ కురవి మే 24:** కురవి మండలం నేరడ గ్రామ జడ్పీఎస్ఎస్ హైస్కూల్ లో 2005 – 6 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు ఎన్నో కొలువులను సాధించిన గ్రూపుగా గుర్తింపు తెచ్చుకుంది. ఇరవై సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం రోజు నేరడ గ్రామంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 20 సంవత్సరాల గ్యాప్ తర్వాత చూసిన వెంటనే "ఏరా" అనే పిలుపు మారలేదు కలిసిన స్నేహితులు పాత రోజులు గుర్తుచేసుకుంటూ.... బెంచ్ మీద కొట్లాటలు, టీచర్ తిట్లు, పరీక్ష టెన్షన్, క్లాస్ రూమ్ గోల . అన్నీ మళ్లీ కళ్లముందు తిరిగాయి నిజమైన ప్రెండ్షిప్ టైమ్‌తో చెడిపోదు. తీపి గుర్తుగా తీసుకున్న ఫోటోస్ మరియు వీడియోస్ ఇవి 100 ఏళ్ల తర్వాత చూసుకున్నా అప్పుడే పదవ తరగతి అయిపోయిందా అనే ఫీలింగ్ తెస్తాయి అన్నట్టుగా దిగడం జరిగింది.

ఈ కలయికలో మిస్సయిన గురువులను తోటి విద్యార్థినినీ గుర్తు చేసుకుంటూ కొంత భావోద్వేగానికి గురైనారు వారి గుర్తుగా స్కూలులో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో తమ గురువులు అయినా శ్రీనివాస్, సదాశివం, లక్ష్మీనారాయణలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వడదెబ్బతో తునికి ఆకు సేకరణకు వెళ్ళిన మహిళా మృతి



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కన్నెపల్లి గ్రామములో తునికి ఆకు సేకరణకు వెళ్ళిన మహిళా వడదెబ్బతో ఆమె మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కన్నెపల్లి గ్రామానికి చెందిన పాయం. సుశీంద్ర (65 ) తోటి మహిళాలతో తునికాకు సేకరణ దారులతో సమీపంలోని అడవిలోకి వెళ్ళిందని, తునికకు వెళ్లి ఇంటికి వచ్చాక ఒకే సారి ఆపస్మారక స్థితిలోకి వెళ్లి కింద పడిపోయిందని, దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పస్రా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందిందని తెలిపారు. ఆమెకు నలుగురు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. దీంతో కుటుంబ సభ్యులు , బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు రజియోద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత...



తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య శనివారం మరణించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ రజియోద్దిన్ కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రజీయోద్దీన్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు రజీయోద్దీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసో ద్దీన్ టిపిసిసి సెక్రటరీ బండ శంకర్ జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కౌన్సిలర్ షానాజ్ సుల్తాన్ రిజ్వాన్ రహీం తెడ్డు విజయ్ వాసీమ్ మాజీ కౌన్సిలర్ నయీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం రంజిత్ శంకర్ రఫీ షీజ్జు అస్లాం సోహిల్ ఎన్నారై సెల్ చంద్ బాధిత కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇవి మంచినీళ్లేనా?






**ఆర్కేపురం, మే 24 :** ఆర్కేపురం డివిజన్ పరిధిలో ఉన్న చిత్రలేఅవుట్ కాలనీలో పది రోజులుగా కలుషిత నీటి సరఫరా అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. మంచినీటలో డ్రైనేజీ నీళ్లు కలవడంతో దుర్గంధంతో పాటు దుర్వాసనతో పాటు నురుగు రూపంలో వస్తుండటంతో ప్రజలు వాటిని తాగలేకపోతున్నారు. దీంతో ప్రతిరోజూ ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేస్తున్నారు. ఈ సమస్యపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తే సిబ్బందిని పంపించి పైప్‌లైన్ తవ్వి సమస్యను గుర్తించకుండా వదిలేశారు. కలుషితనీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తే కేవలం ఒక్కరోజు వచ్చి పైప్‌లైన్ తవ్వి హడావుడి చేసి సమస్యను పరిష్కరించకుండా వెళ్లిపోయారు. మరో వైపు కాలనీలో మ్యాన్‌హోల్స్ నిండిపోయి భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయి. కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి' అని కాలనీ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు.

# రాత్రి 9 అయిన వెలగని లైట్

**తుగ్గలి మే 24( నమస్తే భరత్):-** తుగ్గలి మండల కేంద్రమైన పలు వార్డుల్లో వెలగని లైట్లు పట్టించుకోని అధికారులు దీనిని వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

ఇప్పుడు వర్షాకాలం కాబట్టి పాములు తేళ్లు తిరుగుతున్నాయి.

వాడు ప్రజలు ఎక్కడ ఏం జరుగుతుందో భయాందోళనతో బతుకుతున్నారు. దీన్ని వెంట నే పంచాయతీ సెక్రెటరీలు దృష్టిలో ఉంచుకొని వెంటనే పరిష్కారం చేయాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.



## జాతి అస్థిత్వం కోసం మండే ఎండలో కాళ్ళకు చెప్పులు తీసి, చేతిలో సమ్మక్క తల్లి బాణంతో, తుడుందెబ్బ పోరుకేక విజయవంతం కోసం RK 76 జోడాయాత్ర మైపతి అరుణ్ కుమార్ అన్న చేస్తున్న ఆదివాసి పోరు కేకకి బండానీ వంశం సమ్మక్క తల్లి వదిలిన బాణం చుంచు రామ కృష్ణ జోడో యాత్ర

ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక

46 డిగ్రీల ఎండ ఒక పక్క అనారోగ్య సమస్యలు ఉన్న జాతికి పట్టిన లంబాడా పీడ ఒదిలించటం కోసం ఓర్పుతో సాగుతున్న యాత్ర ఇది రండి కదిలి రండి అంతిమ యుద్ధంలో తాడో పేడో తేల్చుకుందాం.

నేను కదులుతున్న మీరు కదలండి నాకోస ం నీకోసం కాదు ఆదిమ తెగల రక్షణ కోసం జూన్ -3 చరిత్రలో మరొక మైలురాయి అవ్వా లి పోడు భూముాల రక్షణకు అండగా ఉండాలి నిరుద్యోగులకు ధైర్యం ఇచ్చి ఏజెన్సీ ఉద్యోగం అవ్వాలి లంబాడీల తొలగింపుకి ఈపోరాటం ఒక మార్గ దర్శం అవ్వాలి అంతిమ పోరాటం అస్తిత్వం కోసం అని కధలండి జోడో యాత్ర అంటే లంబాడిలా గుండెల్లో గుబులు యాత్ర.




చలో పాఖాల కొతగూడ

# ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే.. ఆగని వీవోఏల నిరసనలు



●తిరుమలాయపాలెం దీక్షా శిబిరంలో స్పృహతప్పిన వీవోఏ

**చంద్రుగొండ/ దమ్మపేట రూరల్/ తిరుమలాయపాలెం, మే 24 :** తమకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిందేనని వీవోఏలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసనలను కొనసాగిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివారం కూడా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కనీస వేతనం, వేతన చట్టం అమలు, ఉద్యోగభద్రత, బీమా సౌకర్యం, ఉద్యోగోన్నతులు, తదితర డిమాండ్లతో కొన్ని రోజులుగా వీవోఏలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. తిరుమలాయపాలెంలోని రిలే నిరాహార దీక్షా శిబిరంలో వీవోఏల సంఘం మండల నాయకురాలు పొలిశెట్టి అరుణ అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయింది. వెంటనే తోటి వీవోఏలు ఆమెను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి వల్ల వీవోఏల ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

## వడ్లు కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన



●రామారెడ్డి మండలం అన్నారంలో రాస్తారోకో

**రామారెడ్డి, మే 24:** కేంద్రానికి ధాన్యాన్ని తరలించి వారాలు గడుస్తున్నా కొనుగోలు చేయడంలేదని ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామంలో మాచారెడ్డి– అన్నారం ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా నిర్వాహకులు కొనుగోలు ఊసే ఎత్తడంలేదని మండిపడ్డారు. వడ్లు కొనుగోలు చేయడంలేదని, కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. కొంతమందికి చెందిన రైతుల ధాన్యం కాంటా చేసినా లారీలు రావడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## 90 ఏండ్ల అత్తను ఎత్తుకొని అడవిలో 9 కి.మీ నడక.. పెన్షన్ కోసం గిరిజన మహిళ ప్రయాసబీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో ఘటన

**అంబికాపూర్:** ఒక గిరిజన మహిళ మండుటెండలో వాగులు, రాళ్లూ రప్పలు దాటుకొని అడవి మార్గంలో తన 90 ఏండ్ల అత్తను ఎత్తుకొని 9 కి.మీ ప్రయాణించడం అందరినీ కదిలించింది. బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఘటన జరిగింది. తన అత్త పెన్షన్ విత్ డ్రా చేయడానికి ఆమెను భౌతికంగా బ్యాంకులో హాజరు పరచడానికి ఆ మహిళ అంత ప్రయాస పడాల్సి వచ్చింది. సర్గుజా జిల్లా మెయిన్‌పట్ ప్రాంతంలో ఇటీవల ఈ ఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం, ఇంటి వద్ద పెన్షన్ చెల్లించే సదుపాయం అటకెక్కడం, పెన్షన్ తీసుకొనే వ్యక్తి తప్పనిసరిగా భౌతికంగా బ్యాంకుకు హాజరు కావాల్సి ఉండటంతో సుఖ్‌మనియా బాయి తన అత్తను వీపుపై మోసుకొని ఇలా అడవి గుండా ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియోపై నెటిజన్లు స్పందిస్తూ మారుమూల ప్రాంతాల్లో వృద్ధులు, మంచాన పడిన పింఛనుదారులను వెరిఫికేషన్ పేరుతో ఎందుకు కిలోమీటర్ల మేర ప్రయాణించేలా చేస్తున్నారని ప్రభుత్వాలను ప్రశ్నించారు.



## ఖమ్మంలో ఎన్నెస్పీ స్థలం కబ్జా.. అధికారపార్టీ నేత నిర్వాకం



●కాలువ పక్కనే యథేచ్ఛగా నిర్మాణం
●ఇంటి నంబర్ కేటాయించిన అధికారులు

**రఘునాథపాలెం, మే 24 :** పేదలు గుడిసెలు వేసుకుంటేనే బుల్డోజర్లు పెట్టి మరీ కూల్చివేయించిన రేవంత్ సర్కార్‌కు తమ పార్టీ నాయకుడు ఎన్నెస్పీ స్థలంలో అక్రమంగా కట్టిన ఇల్లు మాత్రం కనిపించడం లేదు. ఖమ్మం నగర పరిధిలో విలువైన ఎన్నెస్పీ స్థలం ఆక్రమణకు గురైనా రెవెన్యూ, ఎన్నెస్పీ అధికారులు కనీసం కన్నెత్తి చూసింది లేదు. అధికారుల పట్టింపులేనితనాన్ని అవకాశంగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీ నేత ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఆ ఇంటికి తప్పుడు పత్రాలు సృష్టించి, దొడ్డిదారిన ఇంటి నంబర్ తెచ్చుకొని హక్కులను కూడా పొందాడు. 'ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకున్నాం.. ఇంటి నంబరు కేటాయించండి సార్ అని కార్పొరేషన్ అధికారులను అశ్రయిస్తే.. పట్టా సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చిందేనా..?రెవెన్యూ ఆఫీస్ నుంచి జన్యునిటీ సర్టిఫికెట్ తెచ్చుకో..' అంటూ పలు ప్రశ్నలు సంధించి పని చేయకుండానే పంపించేస్తారు.. కానీ ఓ కాంగ్రెస్ నేత ఎన్నెస్పీ స్థలాన్ని ఆక్రమించి కట్టుకున్న ఇంటికి మాత్రం ఏ కారణాలు అడుగకుండా ఇంటి నంబరు కేటాయించి సర్వహక్కులు కల్పించేశారు. పైగా ఇంటి నంబర్ కోసం తాను జతపరిచిన పట్టాలోని సర్వే నంబర్.. కట్టిన ఇల్లు ఉన్న ప్రాంతం సర్వే నంబర్ వేర్వేరు అయినా అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. సాగర్ కాలువకు ఆనుకొని ఇండ్లు కనిపిస్తున్నా, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకుండానే నంబర్ కేటాయించినట్టు తెలుస్తున్నది.

సదరు నేత ఇక్క డితోనే ఆగకుండా ఇంటి ఎదుట రోడ్డు భాగాన్ని ఆక్రమిస్తూ భారీ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టాడు. అంటే కబ్జా బాగోతం ఇంటి నిర్మాణంతోనే ఆగి పోలేదు.

అధికార పార్టీ ముసుగులో సదరు నేత ఆక్రమణలపై ఉన్నతా ధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని 8వ డివిజన్‌కు చెందిన ఎల్బీ నగర్ ప్రాంతవాసులు కలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నారు.

# త్యాగధనులు కోరుకున్న రాజ్యం నిర్మిద్దాం టి ఆర్ పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క ఘనంగా కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి వర్ధంతి

**నమస్తే భారత్:** భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన త్యాగధనులు కోరుకున్న రాజ్యం నిర్మించడం కోసం పీడిత అణగారిన ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పటేల్ సుధాకర్ రెడ్డి సహచరి పటేల్ వనజక్క పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రం వడ్డేపల్లిలో టి ఆర్ పి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పీపుల్స్ వార్ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి 17 వ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి పోరు బాట పట్టిన వేల మంది ఉద్యమకారులను పాలకులు కాల్చి చంపినారని, ఉన్నత విద్యావంతులైన ఎంతో మంది జీవితాలను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి ప్రజలకు ఎన్నో హక్కులు సాధించిపెట్టారని అలాంటి త్యాగదనులు కలలుకన్న రాజ్య నిర్మాణం ద్వారానే భారతదేశంలో సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. సంపన్న భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పటేల్ సుధాకర్ రెడ్డి కుటుంబం నుండే తిరుగుబాటు మొదలు పెట్టి రాడికల్ విద్యార్థి నాయకులుగా, దళ కమాండర్ గా, దండకారణ్యంలో పని చేసి కేంద్ర కమిటి సభ్యునిగా ఎదిగారని, రాజ్య హింసను, కష్టాలను, కన్నీళ్ళను తట్టుకొని ఉద్యమించిన వీరుణ్ణి 2009 లో బూటకపు ఎన్కౌంటర్‌లో చంపేశారని ఆ మహా నాయకుడు కాంక్షించిన రాజ్య నిర్మాణం కోసమే తను టి ఆర్ పి పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బూటకపు ప్రజాస్వామ్య పాలనను నిరసించిన పోరాట యోధులు ఎందరో అడవి బాట పట్టి ఉద్యమించారని, రెండు తరాల చురుకైన, అంకిత భావం కలిగిన యువతను పాలకులు కాల్చి చంపారని, అలాంటి త్యాగధనుల లక్ష్యం కోసం ఐక్య పోరాటాలు చేయాలను అన్నారు. 80 ఏండ్లుగా దేశాన్ని పాలించిన ఆయా పార్టీలు ప్రజలను అన్ని రకాలుగా దోచుకున్నారని, రాష్ట్రంతో పాటు దేశంలో అణగారిన వర్గాల రాజ్యం నిర్మితం కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నడుస్తున్న టి ఆర్ పి పార్టీకి అండగా నిలవాలని ఆయన అన్నారు. త్యాగధనులు కోరుకున్న రాజ్య నిర్మాణం కోసం తీన్మార్ మల్లన్న చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని బహుజనుల విముక్తి కోసం అంకితం చేసిన మహానేతని, బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని. ఆయన ఆశయాలు కేవలం చరిత్ర పుటల్లోనే మిగలకుండా, వాటిని ప్రజల జీవితాల్లో అమలు చేయడం మా బాధ్యతని అన్నారు. నేడు తెలంగాణలో బహుజన సమాజానికి రాజకీయ అధికారాన్ని అందించాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో టి ఆర్ పి ముందుకు సాగుతోందని, అమరవీరుల త్యాగాలకు నిజమైన గౌరవం అంటే బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించడమేనని అన్నారు. ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి, గౌరవం అందే సమాజం కోసం టి ఆర్ పి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు మల్లికార్జున శాస్త్రి, న్యాయవాదులు జన్ను పద్మ, కర్రు పావని, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, రాధక్క, శ్యామ్, సరిత, స్వర్ణక్క, అనసూర్య, సద్గుణ, గోవింద్, మాజీ మావోయిస్టు నాయకులు, బీ.సీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి, మహిళా నాయకులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.






# ఉభయ తెలుగురాష్ట్రాల్లో సొంత ఇండ్లు కట్టుకున్న వాళ్ళు అందరూ చాలా జాగ్రత్తగా ఉండండి



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** రోహింగ్యా అక్రమ వలసదార్లు కలకత్తా బెంగాల్ మరియు బంగ్లాదేశ్ నుంచి ఎంతోమంది ప్రైవేట్ బస్సులలో, ట్రావెల్స్‌లలో , తెలియని మార్గాల ద్వారా చేరుకుంటున్నారూ వీళ్ళందరూ కూడా TMC హయాంలో కలకత్తాలో హిందువులను హింసించి గొడవలు చేసిన వాళ్ళని అను మానిస్తున్నారు అందుకే ప్రతి ఒక్క సొంతఇంటి యజమాని/ఓనరు & బస్తీ కాలనీవాసులకు, అపార్ట్మెంట్ ఓనర్స్‌కు పల్లెటూరు వాళ్ళకు తెలియ చేయడమే ఎవరైనా కొత్తవారు మీ ఇంటికి అద్దె కిరాయి కోసం కానీ మీ ఇంటివద్దకు ఏదైనా అమ్మడానికి గాని పాత ఇనపసామాను , బట్టల వ్యాపారం అని ఇంకా ఏదైనా సామాగ్రి అమ్ముడానికి , హిందు వులుగా వేషం మార్చుకొని కూడా వస్తున్నారు మీ కాలనీలో గాని అపార్ట్మెంట్ ఏరియాలో గాని ఇలాంటి కొత్తవ్యక్తులు వస్తే మీకు కనిపిస్తే వాడి ఫోటో తీసి వాడి ఆధార్ కార్డు చెక్ చేయం డి మరియు మీ ఏరియాలకు రాకుండా మీరే బాధ్యతగా అరికట్టండి. ఎంతో మంది ఓనర్స్ లేని ఇంటిని టార్గెట్ చేసి,ఎవడో కక్కుర్తి బ్రోకర్ మధ్యవర్తిని పెట్టుకుని వాళ్ళతో తెలుగులో మాట్లాడి0చి ఇంట్లోకి కిరాయికి దిగుతున్నారు, వీళ్ళంతా, బంగారంనగలు తయారు చేసే పనిచేస్తా మని నమ్మ పలుకుతున్నారు, వీళ్లు ఎప్పుడు ఇంటికి వస్తారో తెలియదు కానీ ఎవరికి అనుమానం రాకుండా ఉండడానికి ఒక రూమ్‌ని అద్దెకు తీసుకొని ఉంటారు , అందుకే తెలుగు రాని వాడు ఎవరైనా అనుమానితులు కనబడితే వాడు ఆధార్ కార్డు చెక్ చేసి అనుమానం వస్తే.మీ దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని సంప్రదించండి దానితో పాటు మీ మీ ఏరియాలో కాలనీలో బస్తీలలలో వాట్సాప్ గ్రూప్‌లో కూడా ఇలాంటి సందేశాన్ని పంపండి ఇలాంటి విషయం వల్ల మనమంద రం పోలీసులకు సహకరించినట్టు ఉంటుంది, అలాగే చుట్టుపక్కల మన ఇంటి ప్రాంతం, కాలనీ, అపార్ట్మెంట్ ఏదైనా అందరు జాగ్రత్త పడతారు.

## పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి

**నమస్తే భారత్:** భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు .ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూలి మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కాన్పూర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హైడ్రామా.. ఆయుధాలతో కమిషనరేట్‌ను ముట్టడించిన జవాన్లు, కారణం ఇదే..

**న్యూఢిల్లీ :** తన తల్లికి జరిగిన ఘోర వైద్య నిర్లక్ష్యంపై కాన్పూర్ పోలీసులు స్పందించకపోవడంతో ఒక ఐటీబీపీ జవాన్‌కు మద్దతుగా దాదాపు 50 మంది సాయుధ జవాన్లు కాన్పూర్ పోలీస్ కమిషనరేట్‌కు భారీ వాహనాల్లో చేరుకున్నారు. సదరు జవాన్ తల్లికి తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వ డం వల్ల ఆమె కుడి చేయి దెబ్బతిని చివరకు వైద్యులు దాన్ని తొలగించాల్సి వచ్చింది. న్యాయం కోసం జవాన్ తన తల్లి తెగిపడిన చేతిని ఐస్ బాక్స్‌లో పెట్టుకుని పోలీసు స్టేషన్ వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. పైగా సద రు ఆసుపత్రిని వెనకేసుకొచ్చేలా పోలీసుల తీరు ఉండటంతో జవాన్లు రంగంలోకి దిగారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ పోలీస్ కమిష నరేట్‌లో శనివారం (మే 23) హైడ్రామా చోటు చేసుకుంది. దేశ సరిహద్దులను కాపాడే ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ చెందిన దాదాపు 50 మంది సాయుధ జవాన్లు ట్రక్కులు, జిప్సీ వాహనాలలో కాన్పూర్ పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించారు. అత్యాధునిక ఆయుధాలు ధరించిన ఈ జవాన్లు గంటకు పైగా కమిషనరేట్ ప్రాంగణంలోని ప్రతి గదికి వెళ్లటం స్థానిక పోలీసులలో తీవ్ర ఆందోళన కలిగించింది. తమ సహచర జవాన్‌కు జరిగిన తీవ్ర అన్యాయం, స్థానిక పోలీసుల ఉదాసీనతపై నిరసనగా వారు ఈ రకంగా కమిషనరేట్‌ను ముట్టడించినట్లు తెలిసింది.



వివరాల్లోకి వెళితే.. మహారాజ్‌పూర్‌లోని 32వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వికాస్ సింగ్ అనే ఐటీబీపీ జవాన్ తల్లి నిర్మలా దేవి మే 13న తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడటంతో తాట్మిల్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స సమయంలో వైద్యులు ఆమె చేతికి క్యాన్యులా అమర్చిన కొద్దిసేపటికే ఆమె చేయి నల్లగా మారిపోయి తీవ్రమైన వాపు వచ్చింది. ఇన్ఫెక్షన్ శరీరం మొత్తం పాకకుండా ఉండేందుకు మే 17న బిథూర్ రోడ్డులోని మరొక ఆసుపత్రి వైద్యులు ఆమె కుడి చేతిని పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. వైద్యుల తప్పుడు ఇంజెక్షన్, తీవ్ర నిర్లక్ష్యం వల్లే తన తల్లి చేయి కోల్పోయిందని జవాన్ వికాస్ సింగ్ ఆరోపించారు. ఈ దారుణంపై స్థానిక రైల్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో జవాన్ వికాస్ సింగ్ తన తల్లి తెగిపడిన చేతిని ఒక ఐస్ కంటైనర్‌లో భద్రపరిచి న్యాయం కోసం మూడు రోజుల పాటు కాన్పూర్ లోని వివిధ పోలీస్ కార్యాలయాల చుట్టూ తిరిగాడు. దీంతో పోలీస్ కమిషనర్ రఘుబీర్ లాల్ స్పందించి సీఎంవో విచారణకు ఆదేశించారు. అయితే శుక్రవారం వైద్య అధికారులు సమర్పించిన నివేదిక సదరు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని, తప్పు చేసిన వైద్యులను వెనుకేసుకొచ్చే విధంగా ఉందని వికాస్ సింగ్, ఇతర ఐటీబీపీ జవాన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం ఐటీబీపీ కమాండెంట్ గౌరవ్ ప్రసాద్, కానిస్టేబుల్ వికాస్ సింగ్‌తో కలిసి కమిషనర్‌ను కలవడానికి రాగా.. వారికి మద్దతుగా సాయుధ జవాన్లు భారీగా తరలివచ్చారు. దీంతో దిగివచ్చిన ఉన్నతాధికారులు గతంలో ఇచ్చిన వైద్య నివేదికను పక్కనబెట్టి.. పోలీస్ అధికారులు, ఐటీబీపీ ప్రతినిధులు, సీఎంవో నామినేట్ చేసిన వైద్యులతో కూడిన మరో ఉమ్మడి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేస్తూ తక్షణ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇది ముట్టడి కాదని, ముందస్తు అనుమతితోనే తాము వచ్చామని వికాస్ సింగ్, అడిషనల్ కమిషనర్ విపిన్ కుమార్ మీడియాకు వివరించారు. ఇదే ఆసుపత్రిలో గతంలో ఒక ఐటీబీపీ మహిళా కానిస్టేబుల్, ఒక ఇన్‌స్పెక్టర్ కూడా వైద్య నిర్లక్ష్యంతో మరణించారని ఐటీబీపీ లైజన్ ఆఫీసర్ అర్పిత్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. కాగా, సంచలనంగా మారింది.

# డీఎంకే కష్టకాలంలో ఆదుకున్నాం.. ఉదయనిధికి కాంగ్రెస్ కౌంటర్

**తమిళనాడు:** తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. శివకాశీ: తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. 'డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా కాంగ్రెస్ అండగా నిలిచింది. వాళ్లు మైనారిటీలో ఉన్నపుడు మేము బయటే వేచిచూసాం. ఉదయనిధి వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు'



అని మాణిక్యం ఠాగూర్ అన్నారు. సెక్యులర్ అలయెన్స్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రాజకీయ పొత్తు కోసం బీజేపీ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అన్నారు. బీజేపీతో ఎలాంటి అవగాహనను కాంగ్రెస్ సహించే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ వరుస విజయాలపై.. బీజేపీ వరుస విజయాలకు కాంగ్రెస్సే కారణమంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత తిరునావుక్కరసు తప్పుపట్టారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ కూటమిలో డీఎంకే కూడా ఉన్నప్పుడు బీజేపీ విజయాలకు డీఎంకే కూడా కారణమవుతుందని అన్నారు. 'డీఎంకే మిత్రులు ఒక విషయం గ్రహించాలి. ఇప్పుడు ఎవరికి వారు తమ మార్గంలో వేర్వేరు పొత్తుల్లో కొనసాగుతున్నాం. పరుషపదజాలంతో విమర్శించుకునే బదులు మనమంతా కలిసి ప్రజల సంక్షేమం కోసం పనిచేద్దాం' అని ఆయన సూచించారు.

# బీజేపీలో చేరిన కొద్దిరోజులకే రాఘవ్ చద్దాకు కీలక పదవి.. రాజ్యసభ పిటిషన్ల కమిటీ ఛైర్మన్‌గా నియామకం



**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీకి గుడ్‌బై చెప్పి భారతీయ జనతా పార్టీలో చేరిన ప్రముఖ యువ నేత, ఎంపీ రాఘవ్ చద్దాకు పార్లమెంటులో కీలక పదవి దక్కింది. రాజ్యసభలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన పిటిషన్ల కమిటీ ఛైర్మన్‌గా ఆయనను నియమిస్తూ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మరో తొమ్మిది మంది ఎంపీలకు కూడా ఈ ప్యానెల్‌లో స్థానం దక్కింది. మరి ఆ 9 మంది ఎంపీలు ఎవరో మనం ఇప్పుడు తెలుస దామా. ఇటీవలే బీజేపీలో చేరుతూ.. సంచలన నిర్ణయం తీసుకున్న రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దాకు పార్లమెంటులో కీలక బాధ్యతలు దక్కాయి. రాజ్యసభ పిటిషన్ల కమిటీ ఛైర్మన్‌గా రాఘవ్ చద్దా నియమితులయ్యారు. ఈ మేరకు ఎగువ సభ కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ రాజ్యసభ ఛైర్మన్, భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. మే 20వ తేదీ నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు పార్లమెంటరీ సెక్రటేరి యట్ వెల్లడించింది. ఆమ్ ఆద్మీ పార్టీని వీడి అధికార భారతీయ జనతా పార్టీలో చేరిన కొద్ది రోజులకే చద్దాకు ఈ కీలక పదవి దక్కడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరిం చుకుంది. 10 మంది సభ్యులతో ప్యానెల్ పునర్వ్యవస్థీకరణ.. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ ప్రతిష్టాత్మక కమిటీని పునర్వ్య వస్థీకరిస్తూ రాఘవ్ చద్దాతో పాటు మరో 9 మంది ఎగువ సభ సభ్యులను ఈ ప్యానెల్‌కు నామినేట్ చేశారు. ఈ నూతన కమిటీలో హర్ష్ మహాజన్, గులాం అలీ, శంభు శరణ్ పటేల్, మయాంక్ కుమార్ నాయక్, మస్తాన్ రావు యాదవ్ బీధా, జేబీ మాథర్ హిషాం, సుభాశిష్ ఖుంటియా, రంగ్వ్రా నర్జారీ సంతోష్ కుమార్ పిలు చోటు దక్కించుకున్నారు. ఆప్‌కు భారీ షాక్.. కమలం గూటికి ఏడుగురు ఎంపీలు.. ఈ నియామకానికి కొన్ని రోజుల ముందే ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని పెద్ద షాక్ తగిలింది. రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరుగురు కీలక రాజ్యసభ సభ్యులు ఆప్‌ను వీడి అధికార బీజేపీలో చేరారు. కమలం తీర్థం పుచ్చుకున్న వారిలో సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, స్వాతి మలివాల్, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్ని, రాజిందర్ గుప్తా, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఉన్నారు. ఈ సామూహిక వలసలతో రాజ్యసభలో ఆప్ బలం కేవలం 3 స్థానాలకు పడిపోయింది. రాజ్యసభలో మారిన బలాబలాలు.. ఈ ఏడుగురు ఎంపీల చేరికతో రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమి బలం మరింత పెరిగింది. ఇదివరకు ఎగువ సభలో బీజేపీ ఒంటరి బలం 106 స్థానాలుగా ఉండగా.. తాజా పరిణామాలతో ఆ సంఖ్య 113కి చేరింది. అదేవిధంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బలం 141 నుంచి 148 స్థానాలకు పెరిగింది. ప్రస్తుత ఏడాది చివరి నాటికి రాజ్యసభలో మరో 30 కి పైగా స్థానాలు ఖాళీ కానున్నాయి. రాబోయే ఎన్నికల్లో కనీసం మరో ఐదు స్థానాలను గెలుచుకోవడం ద్వారా.. ఎగువ సభలో బిల్లుల ఆమోదానికి అత్యంత కీలకమైన టూ థర్డ్ మెజార్టీ అయిన 163 స్థానాలకు వీలైనంత దగ్గరగా చేరవచ్చని అడుగులు వేస్తోంది.

# అన్ని దేశాల్లోనూ మూర్ఖులు ఉంటారు'.. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో

**అమెరికా:** భారతీయులు, భారతీయ అమెరికన్లపై జరుగు తున్న జాత్యహంకార దాడులు, వ్యాఖ్యలపై అమెరికా టాప్ డిప్లొమాట్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చిన ఆయన, న్యూఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కలిసి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పందించారు. ప్రపంచంలో ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారని, అటువంటి వారు చేసే వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదని ఆయన కొట్టిపారే ారు. భారతీయులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న జాత్యహంకార పూరిత వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు రూబియో సమాధానమిస్తూ.. 'ఆన్‌లైన్‌లో లేదా ఇతర చోట్ల కొందరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారు. అమెరికాలోనే కాదు, ఇక్కడ కూడా అలాంటి వారు ఉండవచ్చు.



వారు ఎప్పుడూ ఇలాంటి పిచ్చి కామెంట్లు చేస్తూనే ఉంటారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలను మేము చాలా తీవ్రంగా పరిగణిస్తాం.' అన్నారు. అమెరికా ఎప్పు డూ అందరినీ సమానంగా ఆహ్వానించే దేశ మని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వల్లనే అమెరికా సంస్కృతి మరింత సుసంపన్నమైందని ఆయన గుర్తుచే శారు. అమెరికా జీవన విధానంలో కలిసిపోయిన భారతీయులు ఆ దేశ అభివృద్ధికి ఎంతో సహకరించారని కొనియాడారు. కొత్త వీసా నిబంధనలపై స్పష్టత: అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న వలసదారులు శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్/పర్మనెంట్ రెసిడెన్సీ) కోసం దరఖాస్తు చేసుకోవాలంటే, ముందుగా దేశం విడిచి వెళ్లి విదేశాల నుంచి దరఖాస్తు చేసుకోవాలనే కొత్త యూఎస్ విధానంపై కూడా రూబియో స్పందించారు. భారత్‌ను ఉద్దేశించినవి కావు: ఈ మార్పులు కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని చేసినవి కావని, తమ వలస విధానాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వలసల సంక్షోభం: గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలోకి దాదాపు 2 కోట్ల మందికి పైగా అక్రమంగా ప్రవేశించారని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకే ఈ సంస్కరణలు తెచ్చామని చెప్పారు. ఎవరు, ఎప్పుడు, ఎంతమంది దేశంలోకి రావాలనే దానిపై వ్యవస్థను క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు. భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలంగా పునరుద్ఘాటించారు.

# 'ఈసారి గోవధ వద్దు': బక్రీద్ పండుగ వేళ అస్సాం ఈద్ కమిటీల సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో మత సామరస్యాన్ని పటిష్టం చేస్తూ అస్సాంలోని ముస్లిం మత పెద్దలు, ఈద్ కమిటీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయి. రాబోయే బక్రీద్ పండుగ వేళ గోవుల బలికి పూర్తిగా దూరంగా ఉండాలని.. స్థానిక హిందూ సమాజ సెంటిమెంట్లను గౌరవించాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చాయి. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శనివారం రోజు చేసిన అప్పీల్‌కు మద్దతుగా.. చట్టపరిధిలోనే పండుగ జరుపుకోవాలంటూ ధుబ్రి ఈద్గా కమిటీ జారీ చేసిన ఈ సరికొత్త మార్గదర్శకాల పూర్తి వివ రాలు మీకోసం. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని అసోంలోని పలు ఈద్ కమిటీలు అత్యంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నాయి. పండుగ వేళ మత సామరస్యాన్ని కాపాడటం, స్థానిక సెంటిమెంట్లను గౌరవి ంచడమే ధ్యేయంగా.. ఈసారి కుర్బానీ సమయాల్లో గోవధకు పూర్తిగా



దూరంగా ఉండాలని ముస్లిం సోదరులకు పిలుపు నిచ్చాయి. దాదాపు 35 శాతం ముస్లిం జనాభా కలిగిన అస్సాం రాష్ట్రంలో.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈద్ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి అప్పీల్ చేయడం విశేషం. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శనివారం చేసిన ప్రత్యేక విజ్ఞప్తికి మద్దతుగా ఈద్ కమిటీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. చట్టాన్ని గౌరవించండి.. సెంటిమెంట్లని కాపాడండిఅస్సాంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ధుబ్రి జిల్లాకు చెందిన 'ధుబ్రి టౌన్ ఈద్గా కమిటీ' శుక్రవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. బక్రీద్ పండుగను చట్టబద్ధంగా, సామాజిక బాధ్యతతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నివాసితులను కోరింది. అస్సాం ప్రభుత్వం తీసుకొచ్చిన 'క్యాటిల్ ప్రిజర్వేషన్ యాక్ట్' (పశువుల సంరక్షణ చట్టం) ప్రకారం రాష్ట్రంలో గోవధ పూర్తిగా నిషేధించబడిందని కమిటీ గుర్తు చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష వంటి కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ సందర్భంగా ధుబ్రి టౌన్ ఈద్గా కమిటీ అధ్యక్షుడు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. "ఈ పండుగ వేళ గోవులను బలి ఇవ్వకూడదని మేము ఏకగ్రీవంగా నిర్ణయించాం. ఇస్లాం ధర్మంలో కేవలం ఆవులను మాత్రమే బలి ఇవ్వాలని లేదు.

# బెంగాల్ మహిళలకు బంపరాఫర్.. జూన్ 1 నుంచి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం


**న్యూఢిల్లీ :** మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కేటగిరీల ప్రభుత్వ బస్సుల్లో జూన్ 1వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ సీఎం సువేందు అధికారి సర్కార్ సంచలన నోటిఫికేషన్ విడుదల చేసింది. లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డ్‌లు జారీ చేసే ప్రక్రియతో పాటు.. అప్పటి వరకు ప్రత్యా మ్నాయ గుర్తింపు కార్డుల ద్వారా ప్రయాణిం చేందుకు అనుమతించిన ఈ చారిత్రాత్మక పథకం పూర్తి వివరాలు మీకోసం. మహిళా సాధికారతను పెంపొందించడం, ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల ప్రభుత్వ రవాణా సంస్థల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక పథకం జూన్ 1వ తేదీ నుంచే అమల్లోకి రానుంది. మహిళలకు ప్రజా



రవాణాను మరింత సులభతరం చేయడం, వారి ప్రయాణ ఖర్చులను తగ్గించడమే ధ్యేయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను మే 21వ తేదీన విడుదల చేసింది. అన్ని కేటగిరీల బస్సులకూ వర్తింపు.. రవాణా శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. ఈ ఉచిత ప్రయాణ సదుపాయం కేవలం స్థానిక బస్సులకే పరిమితం కాదని.. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అన్ని రకాల సర్వీసులకు ఇది వర్తిస్తుందని చెప్పింది. అలాగే తక్కువ దూరం ప్రయాణించే లోకల్ రూట్లతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే లాంగ్ రూట్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణి ంచవచ్చని పేర్కొంది. ప్రభుత్వ పరిధిలోని వివిధ కేటగిరీలకు చెందిన అన్ని పబ్లిక్ సర్వీస్ బస్సులకూ ఈ పథకం వర్తిస్తుందని నోటి ఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఉచిత బస్సు ప్రయాణానికి అవసరమైన పత్రాలివే.. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయ డానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక డిజిటల్ మెకానిజంను తీసుకురానుంది. లబ్ధిదారులైన మహిళలకు క్యూఆర్ కోడ్, ఫోటో, పేరుతో కూడిన ఒక ప్రత్యేక 'స్మార్ట్ కార్డ్'ను జారీ చేస్తారు. ఈ స్మార్ట్ కార్డ్ కావాలనుకునే మహిళలు తమ పరిధిలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (బీడీఓ) లేదా సబ్-డివిజనల్ ఆఫీసర్ (ఎస్‌డీఓ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు లబ్ధిదారురాలి తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఉపాధి హామీ జాబ్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాన్ కార్డు, లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు అదీ లేదంటే భారతీయ పాస్‌పోర్ట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఫోటోతో గుర్తింపు కార్డు ఉండాలి.

# బంకీపూర్ నుంచి ప్రశాంత్ కిషోర్ పోటీ.?

**పాట్నా:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఖాళీ చేసిన బంకీపూర్ నియోజకవర్గం ఉప ఎన్నికలో జన్ సురాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. బంకీపూర్‌లో బీజేపీని ఓడిచే సామర్థ్యం జన్‌సురాజ్‌కే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జన్ సురాజ్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి 238 సీట్లలో పోటీ చేసింది. అయితే ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. అధికార ఎన్డీయే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఎన్నికలకు ముందు పథకాల పేరుతో ఒక్కో మహిళకు రూ. 10,000 చొప్పున ఇవ్వడం ఎన్నికల ఫలితాలను దెబ్బతీసిందని ఎన్నికల ఫలితాల అనంతరం ప్రశాంత్ కిషోర్ విశ్లేషించారు. బంకీపూర్‌ను వదులుకున్న నితిన్ నబిన్‌బీజేపీకి దశాబ్దాలుగా కంచుకోటగా ఉన్న బంకీపూర్ నియోజకర్గం నుంచి గతం అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నబిన్ పోటీ చేసి వరుసగా ఐదోసారి



విజయం సాధించారు. ఆర్జేడీపై 50,000 ఓట్ల ఆధిక్యంలో ఆయన గెలుపొందగా, జన్ సురాజ్ పార్టీ మూడో స్థానంలో నిలిచింది. గత జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఎన్నికయ్యారు. అనంతరం రాజ్యసభకు ఎన్నిక కావడంతో గత నెలలో బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో బంకీపూర్‌లో ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. బంకీపూర్ నుంచి పీకే పోటీ? బంకీపూర్ నియోజకవర్గం నుంచి జన్ సురాజ్ పోటీ చేస్తుందని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్ .. ఆ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలపై నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీనిపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పార్టీ సంస్థాగత పనులపై దృష్టి సారించేందుకే తాను గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, పార్టీ సమష్టి నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. పీకేను జనం కోరుకుంటున్నారు.. కాగా, జన్ సురాజ్ బిహార్ అధ్యక్షుడు మనోజ్ భారతి మాట్లాడుతూ, నితిన్ నబిన్ జాతీయ అధ్యక్షుడు కావడంతో బంకీపూర్ నియోజకవర్గం ఇప్పుడు వీవీఐపీ సీటుగా మారిందన్నారు. దీంతో బీజేపీ కూడా శక్తివంచన లేకుండా గెలిచేందుకు ప్రయత్నిస్తుందని, జన్ సురాజ్ నుంచి గట్టి నేతను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గత 20 రోజులుగా నియోజకవర్గం ప్రజలతో మాట్లాడుతున్నామని, ప్రశాంత్ కిషోర్‌ను తమ అభ్యర్థిగా చూడాలని అన్నారు.

# 'ఆ మూడు దేశాలకు వెళ్లకండి': భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం అత్యవసర హెచ్చరిక

**ఆఫ్రికా:** ఆఫ్రికా ఖండంలో ఎబోలా వైరస్ మహమ్మారి మళ్లీ కోరలు చాస్తుండటంతో ప్రపంచ దేశాలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాలలో వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారడంతో.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఈ క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో.. భారత పౌరులు ఎవరూ కూడా ఆయా దేశాలకు అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని కేంద్ర ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ప్రాణాంతక ఎబోలా వైరస్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం తమ పౌరుల రక్షణ కోసం కీలకమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎబోలా తీవ్రత ఎక్కువగా ఉన్న డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు భారతీయులు వెళ్లకూడదని కేంద్ర ప్రభుత్వం గట్టిగా విజ్ఞప్తి చేసింది. అత్యవసరం అయితేనే



వెళ్లాలని.. అందులోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ఆరోగ్య ప్రకటనను విడుదల చేసింది.
ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నియంత్రణ దాటిపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)తో పాటు ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సంయుక్తంగా దీనిని అంతర్జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించాయి. ఇంటర్నేషనల్ హెల్త్ రెగ్యులేషన్స్ (ఐహెచ్‌ఆర్-2005) ప్రకారం.. 2026 మే 17వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా గుర్తించింది. ఈ అంతర్జాతీయ హెచ్చరికల నేపథ్యంలోనే భారత్ కూడా అప్రమత్తమై.. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రయాణ ఆంక్షల అడ్వైజరీని తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆయా దేశాలలో నివసిస్తున్న భారతీయ పౌరులు కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. వైరస్ బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక ప్రభుత్వాలు, ఆరోగ్య అధికారులు జారీ చేసే మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. సరిహద్దుల్లో నిఘా తీవ్రం. ప్రస్తుతం ఆఫ్రికాలో వ్యాప్తి చెందుతున్న ఎబోలా రకాల్లో ఒకటైన 'బుండిబుగ్యో వైరస్' వ్యాప్తిని అరికట్టేందుకు డబ్ల్యూహెచ్‌ఓ మే 22వ తేదీన సరికొత్త తాత్కాలిక సిఫార్సులను జారీ చేసింది. దీని ప్రకారం.. అంతర్జాతీయ సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద వ్యాధి నిఘాను, స్క్రీనింగ్‌ను భారీగా పెంచాలని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలని కోరింది. ముఖ్యంగా వైరస్ ప్రభావిత ప్రాంతాల చేసింది.


## 'విధిలేని పరిస్థితుల్లోనే వైఎస్ రాజారెడ్డి హత్య'.. 1962లోనే రౌడీ షీట్.. బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, మే 24:**వైఎస్ కుటుంబాన్ని ఉద్దేశించి టీడీపీ నేత బీటెక్ రవి కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ ం జారెడ్డిపై.. 1962లోనే రౌడీషీట్ ఓపెన్ అయి ందని తెలిపారు. అంతేకాకుండా వైఎస్ రా జారెడ్డి భార్య.. 1968లో పులివెందులలో వార్డు మెంబర్‌గా పోటీ చేసి ఓడిపోయారని గుర్తు చేశారు. ఓటమి అనేది వైఎస్ కుటుంబంలో అప్పుడే ప్రారంభమైందని బీటెక్ రవి తెలిపారు. వైఎస్ కుటుంబం చేసిన అరాచకాలను మర్చి పోయి ఇవాళ జగన్ నీతులు చెబుతున్నారని బీటెక్ రవి మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచనలంగా మారాయి. విధిలేని పరిస్థితుల్లోనే వైఎస్ రాజారెడ్డి హత్య జరిగిందని వెల్లడించారు. ఇక వైఎస్ రాజారెడ్డిపై.. 1962లోనే రౌడీషీట్ నమోదు చేసినట్లు గుర్తు చేశారు. వైఎస్ రా జారెడ్డి భార్య జయమ్మ 1968లో పులివెందుల పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా పోటీ చేసి కృష్ణమూర్తి చేతిలో ఓటమి పాలయ్యారని తెలిపారు. వైఎస్ కుటుంబంలో ఓటమి చరిత్ర అప్పుడే మొదల ైందని బీటెక్ రవి తేల్చి చెప్పారు. తాజాగా మం ళగిరిలోని ఏర్పాటు చేసిన టీడీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో బీటెక్ రవి సంచలన ఆరోపణలు చేశా రు. 1962లోనే పులివెందుల పోలీస్ స్టేషన్‌లో వైఎస్ రాజారెడ్డి పేరుతో రౌడీ షీట్ ఉందని బీటెక్ రవి తెలిపారు. వైఎస్ రాజారెడ్డిని నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టిన వెంకట నరసయ్యను అతి కిరాతకంగా హత్య చేశారని పేర్కొన్నారు. పెట్టుబడి లేకుండా బిజినెస్ చేసేందుకు సహక రించిన వ్యక్తిని చంపేస్తారా అని ప్రశ్నించారు.

## "మంత్రి అనుచరుల నుంచి ప్రాణహాని ఉంది".. టీడీపీ నేత సంచలన ఆరోపణలు

**అనంతపురం జిల్లా:** ఉమ్మడి అనంతపురం జిల్లా కూటమి నేతల్లో విభేదాలు వెలుగుచూశాయి. మంత్రి సత్యకు మార్ అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ధర్మవరం టీడీపీ నేత అంజన్ రెడ్డి ఆరోపించటం ఇప్పుడు కలకలం రేపుతోంది. అనంతపురం ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన సత్యకుమార్ అనుచరులు తనపై దాడి చేశారని.. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపిం చారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలోని కూటమి పార్టీల మధ్య అప్పుడప్పుడూ లుకలుకలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. మూడు పార్టీల మధ్య సమన్వ యానికి కూటమి పార్టీల అధిష్టానాలు చర్చలు తీసుకుంటున్నప్పటికీ.. కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలు కనిపించలేదు. దీంతో అసంతృప్త జ్వాలలు అప్పుడప్పుడు భగ్గుమం టున్నాయి. తాజాగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి నేతల మధ్య విభేదాలు వెలు గుచూశాయి. అవి ఎంతవరకూ వెళ్లాయంటే మం త్రి అనుచరులు తనను చంపాలని చూస్తున్నారంటూ టీడీపీ నేత ప్రెస్ మీట్ పెట్టి మరీ ఆరోపించటం స్థానికంగా కలకలం రేపుతోంది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే..ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత, హైకోర్టు లాయర్ అంజన్ రెడ్డి ఆదివారం అనంతపురం ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎమ్మెల్యే, ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరుల మీద సంచలన ఆరోపణలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరులు ధర్మవరంలో రౌడీయిజం చేస్తున్నారని అంజన్ రెడ్డి



ఆరోపించారు. ఎన్నికల సమయంలో అనుకూ లంగా పనిచేయలేదంటూ మంత్రి అనుచరులు తనపై దాడి చేశారని ఆరోపించారు. తప్పుడు కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని.. మంత్రి సత్యకుమార్ అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని అంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలు అనంత రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.మరోవైపు గత ఎన్నికల సమయంలో ధర్మవరం నియోజకవర్గం నుంచి పరిటాల శ్రీరామ్ టీడీపీ నుంచి పోటీ చేద్దామని భావించారు. అందుకోసం గ్రౌండ్ వర్క్ కూడా పూర్తి చేసుకున్నారు. అయితే ఊహించని విధంగా ధర్మవరం సీటు పొత్తులో భాగంగా బీజేపీ దక్కించుకుంది. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సత్యకుమార్ యాదవ్.. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మీద విజయం సాధించారు.

ఎన్నికలకు మూడు నెలల ముందు ధర్మవరంలో అడుగుపెట్టిన సత్యకుమార్ యాదవ్.. సిట్టింగ్ ఎమ్మెల్యేకే షాకివ్వడం సంచలనం రేపింది. అయితే కూటమి అభ్యర్థి గెలిచినప్పటికీ.. అప్పుడప్పుడూ ధర్మవరం టీడీపీ, బీజేపీ వర్గాల మధ్య విభేదాలు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలోనే అంజన్ రెడ్డి ఏకంగా మంత్రిపై ఆరోపణలు చేయటం రాజకీయంగా సంతరించుకుంది.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటూ రాదు.. మాజీ సీఎం జగన్‌పై ఏపీ మంత్రి నారాయణ ఫైర్




**అమరావతి, మే 24:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పీ నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవ రిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలు సని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండి పడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరి మితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా సీట్లు రావడం ఖాయమని వ్యాఖ్యాని ంచారు.ఆదివారం నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని మంత్రి నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా స్పష్టంచేశారు.

## రిజిస్టర్‌లో పుట్టిన తేదీ మార్చి 5 ఏళ్లకుపైగా సర్వీసులో.. ఆ తప్పుతో దొరికిపోయిన

**పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లాలో ఓ ఉద్యోగిని చేసిన నిర్వాకం తాజాగా వెలుగులోకి వచ్చింది. సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టినతేదీ ఫోర్జరీ చేసిన ఉద్యోగిని.. ఇంక్రిమెంట్ కోసం దరఖాస్తు చేసి దొరికిపోయారు. పుట్టినతేదీ మార్చిన ఉద్యోగిని ఐదేళ్లకుపైగా సర్వీసులో కొనసాగారు. అయితే ఆ ఉద్యోగిని తప్పును గుర్తించిన అధికారులు ఆమెతో నిర్బంధ పదవీ విరమణ చేయించారు. ఇంక్రిమెంట్లు, డీఏల రూపంలో పొందిన నగదు. వేతనం రూపంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేసే పనిలో ఉన్నారు.

అత్యాశ మనిషిని ఎంతకైనా దిగజారుస్తుంది. దురాశతో లభించే లబ్ధి తాత్కాలికం. చేసిన పని నలుగురికీ తెలిసినప్పుడు.. సమాజం నుంచి ఛీత్కారం ఎదురుకావటంతో పాటుగా అప్పటి నుంచి సంపాదించుకున్న మంచిపేరును దూరం చేస్తుంది. పల్నాడు జిల్లాలో ఇదే తరహా ఘటన జరిగింది. సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టిన తేదీ మార్చిన ఉద్యోగిని.. ఆ తర్వాత అనుకోకుండా పట్టుబడి ప్రస్తుతం ఫలితాన్ని అనుభవిస్తున్నారు. పుట్టిన తేదీ మార్చి పొందిన అదనపు ప్రయోజనాలను రికవరీ చేసే పనిలో అధికారులు ఉన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కోటిరత్నం అనే మహిళ పల్నాడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ పనిచేస్తున్నారు. అయితే సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టినరోజు మార్చారనే అభియోగాలపై కోటిరత్నంను అధికారులు నిర్బంధ ఉద్యోగ విరమణ చేయించారు. కోటిరత్నం జులై పదో తేదీ, 2000 సంవత్సరంలో సర్వీసులో చేరారు. అయితే ఆ సమయంలో ధ్రువీకరణ పత్రంలో పుట్టిన తేదీ వివరాలు సమర్పించారు కోటిరత్నం. తాను సంవత్సరం 1961, జులై




1న పుట్టినట్లు అందులో నమోదు చేశారు. ఈ లెక్కన కోటిరత్నానికి 2021, జులై 31వ తేదీకి 60 ఏళ్లు పూర్తవుతాయి. దీంతో ఉద్యోగ విరమణ చేయాలి.అయితే సర్వీస్ రిజిస్ట్రర్?లో పుట్టిన తేదీని 1969గా మార్చి కోటిరత్నం ఇప్పటివరకూ విధుల్లో కొనసాగారు. అయితే ఇటీవల 24 సంవత్సరాల ఇంక్రిమెంటు కోసం ఆమె దరఖాస్తు చేసినపుడు అధికారులు అసలు విషయం గుర్తించారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు రికార్డులు పరిశీలించి.. ఆమె ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. అనంతరం కోటిరత్నాన్ని సర్వీసు నుంచి తొలగించాలని పైఅధికారులకు సిఫార్సు చేశారు. దీంతో కోటిరత్నాన్ని మే 19న నిర్బంధ ఉద్యోగ విరమణ చేయించారు.

ఇప్పుడు ఏం జరగనుంది..కోటిరత్నం ఫోర్జరీ విషయం వెలుగులోకి రావటంతో అధికారులు స్పందించారు. ఆమె ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందాలంటే.. ఇప్పటివరకూ జీతంగా అందిన నగదును తిరిగి చెల్లించాలని స్పష్టం చేశారు. అలాగే పుట్టినరోజు మార్చి ఐదేళ్లకు పైగా సర్వీస్‌లో కొనసాగడంతో కోటిరత్నం ఈ కాలంలో జీతంతో పాటు డీఏలు, ఇంక్రిమెంట్లు పొందారు. ఈ వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

## ర్యాపిడో డ్రైవర్లే ఇక టూరిస్ట్ గైడ్స్.. ప్రభుత్వం సరికొత్త ఆలోచన

**అమరావతి, మే 24:**పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సరికొత్త ఆలో చనలు చేస్తోంది. ఇందులో భాగంగా డ్రైవర్ కమ్ టూరిస్ట్ గైడ్ ప్రాజెక్టు ప్రారంభించారు. విశాఖపట్నంలో ఈ సేవలు మొదలయ్యాయి. ర్యాపిడో డ్రైవర్లే ఇక టూరిస్టు గైడ్‌లుగా పనిచేసేలా ఏపీ టూరిజం అథారిటీ, ర్యాపిడో సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా తొలివిడతలో 350 మంది ర్యాపిడో డ్రైవర్లకు ట్రైనింగ్ ఇవ్వగా.. ఆదివారం నుంచి వారు రంగంలోకి దిగారు.ర్యాపిడో డ్రైవర్లే టూరిస్టు గైడ్స్‌రా ష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక సరికొత్త ఆలోచనలు చేస్తోంది. సుదీర్ఘ తీర ప్రాంతం, చారిత్రక ప్రదేశాలు ఎన్నో ఏపీలో ఉన్నాయి. ఇక విశాఖ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆధ్యాత్మికం మొదలుకొని చారిత్రక, వారసత్వ సంపద వరకూ ఎన్నో అద్భుతమైన ప్రదేశాలకు విశాఖ ఆలవాలం. అలాంటి విశాఖపట్నంలో టూరి జాన్ని మరింత విస్తృత పరిచేందుకు ఏపీ టూ రిజం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. అం దులో భాగంగా ర్యాపిడో సంస్థతో ఏపీ పర్యా టక శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసేం దుకు ఏపీ టూరిజం అథారిటీ ర్యాపిడో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్ప ందం ప్రకారం విశాఖపట్నంలోని ర్యాపిడో డ్రైవర్లు .. ఇకపై ప్రయాణికులను గమ్యస్థా నా లకు చేర్చటంతో పాటుగా.. వారికి టూరిస్ట్ గైడ్‌లుగా ఉపయోగపడనున్నారు. దీని ద్వారా విశాఖ అందాలను చూసేందుకు వచ్చే పర్యా టకులకు ఇబ్బందులు తప్పుతాయని.. వెళ్లా ల్సిన చోటుకు సరైన సమయానికి వెళ్లటంతో పాటుగా ఆ ప్రాంత వివరాలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని




అధికారులు చెప్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలోని పర్యాటక ప్రాంతాలు, వాటి చరిత్ర, విశేషాల గురించి ర్యాపిడో సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. దీంతో విశాఖ అందాలు, నేపథ్యాన్ని పర్యాటకులకు ఇబ్బంది లేకుండా వివరించగలుగుతారని అధికారులు చెప్తున్నారు. మొత్తంగా తాజా ఒప్పందంతో ర్యాపిడో డ్రైవర్లు.. 'డ్రైవర్ కమ్ గైడ్లు'గా మారనున్నారు,

ఇక ఇందుకోసం తొలివిడతలో 350 మందికి ట్రైనింగ్ ఇచ్చారు. వీరంతా తమ శిక్షణ పూర్తి చేసుకుని ఆదివారం నుంచి ఈ కొత్త ప్రాజెక్టు కోసం రంగంలోకి దిగారు. ఈ ర్యాపిడో కమ్ టూరిస్ట్ గైడ్ ఆలోచన విశాఖపట్నంలో విజయవంతమైన నేపథ్యంలో.. భవిష్యత్తులో విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన నగరాలకు కూడా విస్తరించాలని ఏపీ టూరిజం అథారిటీ భావిస్తోంది. డ్రైవర్ కమ్ టూరిస్ట్ గైడ్ ఆలోచన ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతి కలుగుతుందని అధికారులు చెప్తున్నారు. ఫలితంగా విశాఖలో పర్యాటకం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



**తిరుమల :** అనాథ రక్షకుడు, ఆపద్భాంధవుడు కొలువుదీరిన తిరుమల వేంకటేశ్వరస్వామికి దాతల విరాళాలుకొనసాగుతున్నాయి. గుం టూరుకు చెందిన మాదాల శేషగిరిరావు అనే భక్తుడు ఆదివారం టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ( ట్రస్టుకు రూ.10,01,116 విరాళంగా అందించారు.అదేవిధంగా అదే జిల్లాకు చెందిన వడ్లమూడి మిత్రేష్ అనే భక్తుడు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,01,111 విరాళంగా అందించారు.ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఈవోశ్రీ లోకనాథంకు విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## అత్యవసరం అయితేనే ఇళ్ల నుంచి బయటకు రండి: విపత్తు నిర్వహణ సంస్థ



**అమరావతి, మే 24:** రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎండలు తీవ్రరూపం దాల్చాయి. మరో మూడు రోజులపాటు రాష్ట్రంలో ఈ తరహా ఎండల తీవ్రత ఉంటుందని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. అత్యవసరం అయితే తప్ప ఉదయం 11.00 నుంచి సాయంత్రం 4.00 గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు స్పష్టం చేసింది. వడగాల్పుల తీవ్రత అత్యధికంగా ఉందని.. దాంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. ఈ రోజు వివిధ ప్రాంతాల్లో ఎండల తీవ్రతను వివరించింది. తూర్పుగోదావరి జిల్లాలోని చిట్యాలలో 48.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగ ురాళ్లలో 48.1 డిగ్రీలు, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1 డిగ్రీలు, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరిం చింది. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## తిరుమల శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు.. ఒక్కరోజే దాదాపు లక్ష మంది దర్శనాలు

**తిరుమల:**తిరుమల శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు నమోదైంది. శుక్రవారం ఒక్కరోజే దాదాపు లక్ష మంది భక్తులు.. స్వామివారిని దర్శిం చుకు న్నారు. అయితే తెల్లవారుజామున నిర్వహించే శ్రీవారి అభిషేక సమయంలోనూ భక్తుల క్యూలైన్ అనుమతించడంతో అదనంగా భక్తులకు దర్శన సమయం లభించింది. ఇక ఆ ఒక్కరోజే ఏకంగా 17 గంటలకు పైగా శ్రీవారి దర్శనాలు కొనసాగినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. భక్తుల రద్దీకి తగ్గట్లు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.


కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల కొండకు పోటెత్తుతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో శ్రీవారి దర్శనం కోసం.. నిత్యం లక్ష మందికి పైగా వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 94,758 మందికి స్వామివారి దర్శనం జరిగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.అయితే సాధారణంగా శుక్రవారం రోజున స్వామి వారికి పూజా కైంకర్యాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో భక్తులకు స్వామివారు దర్శనం ఇచ్చే సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికి కూడా శుక్రవారం రోజున అత్యధిక మంది దర్శించుకోవడం గమనార్హం. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టీటీడీ అధికారులు.. శుక్రవారం రోజున ఉదయం నిర్వహించే శ్రీవారి అభిషేక సేవ సమయంలో కూడా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించారు.అభిషేకం సమయ ంలో క్యూలైన్ నిలిపివేయకపోవడంతో.. అదనంగా మరో 5850 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. దీంతో శుక్రవారం రోజున మొత్తంగా సర్వదర్శనానికి 17 గంటలకుపైగా సమయాన్ని అధికారులు కేటాయించారు. భక్తుల రద్దీ అధికం కావడంతో.. క్యూలైన్లలోకి రావద్దు అంటూ తిరుమల కొండపై అధికారులు



కాస్త భక్తులను కట్టడి చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక శ్రీవారిని దర్శించుకునేందుకు సర్వదర్శనం ద్వారా 24 గంటల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది.ఇక తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు టీటీడీ అధికారులు.. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. నడక మార్గాల ద్వారా కొండకు చేరుకునే వారితో పాటు.. బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు ద్వారా ఘాట్ రోడ్డుల్లో వస్తున్న వారిని.. కంపార్ట్‌మెంట్లలోకి ప్రవేశిస్తున్న వారి సంఖ్యను ఎప్పటికప్పుడు అధికారులు కమాండ్ కంట్రోల్

## మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు.. కుప్పంలో ఎంతో

**అమరావతి, మే 24:**దేశంలో ఇంధన ధరలు మూడోసారి పెరిగాయి. ఎనిమిది రోజుల వ్యవధిలో ఆయి ల్ సంస్థలు మూడుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాయి. నాలుగు రోజులకు ఓసారి పెంచుతున్న చమురు సంస్థలు.. ఈసారి మే 27న పెట్రోల్ రేట్లు పెంచేందుకు సిద్ధమ య్యాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. శనివారం నాటి పెంపుతో ఏపీలో పెట్రోల్ రూ.115, డీజిల్ 103కు చేరింది. సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో అత్యధికంగా ఉండటం గమనార్హం.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇంధన ధరలను మూడోసారి పెంచాయి. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గత కొన్నిరోజులుగా చమురు సంస్థలు.. ఇంధన ధరలను



పెంచుతున్నాయి. చాలాకాలం పాటు స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలను మే 15వ తేదీ తొలిసారిగా పెంచారు. మే 19, మే 23న మరో రెండు సార్లు రేట్లు పెంచిన ఆయిల్ కంపెనీలు.. నాలుగు రోజులకు ఒకసారి ఇంధన ధరలను పెంచుతున్నాయి. ఈ క్రమంలోనే మే 27వ తేదీ మరోసారి పెట్రో వాత తప్పదా అనే వార్తలు, విశ్లేషణలు వస్తున్నాయి.మరోవైపు మే 23వ తేదీన లీటరు పెట్రోల్‌పై 87, లీటర్ డీజిల్‌పై 91 పైసల చొప్పున చమురు సంస్థలు పెంచాయి. దీంతో మొత్తం 8 రోజుల గ్యాప్‌లో ప్రజలపై రూ.5 వరకు భారం పడింది. మరోవైపు పెట్రోల్, డీజిల్ రేట్ల విషయానికి వస్తే దేశంలోనే అత్యధిక రేట్లు ఏపీలో ఉన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు, నిరసన కార్యక్రమాలు చేస్తోంది. వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేస్తోంది. శనివారం నాటి పెంపుతో ఏపీలో లీటర్ పెట్రోల్ 114 నుంచి రూ.115ల మధ్య, డీజిల్ 102 నుంచి 103 వరకూ చేరింది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం టాప్‌లో ఉండటం గమనార్హం.

తాజా పెంపుతో కుప్పంలో లీటర్ పెట్రోల్ రూ.115.53, డీజిల్ రూ.103.28కి చేరింది. కుప్పంతో పాటుగా శ్రీకాకుళం జిల్లా కంచిలి, పల్నాడు జిల్లా మాచర్లలో ఇంధన రేట్లు అత్యధికంగా ఉన్నాయి. ఏపీలోని ప్రముఖ నగరాల విషయానికి వస్తే విజయవాడలో లీటర్ పెట్రోల్ 114.72 గాను, డీజిల్గూ రూ. 102.43 లుగా ఉంది. తిరుపతిలో పెట్రోల్ రూ.115, డీజిల్ రూ.102.65గా ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటుగా సీఎన్జీ రేట్లను కూడా పెంచారు. కిలోకు ఒక రూపాయి చొప్పున పెంచటంతో 3 విడతల్లో కిలోకు రూ.4 పెరిగింది. విజయవాడలో కిలో సీఎన్జీ రేటు రూ.101గా ఉంది.పెట్రోల్ రేట్ల పెంపుపై విపక్ష కాంగ్రెస్ పార్టీ మండి పడుతోంది. కేంద్రం విడతల వారీగా ప్రజలను వాయిస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. వాయిదా పద్ధతిలో రేట్లు పెంచటం ద్వారా జనంలో ఆగ్రహం రాకుండా వస్తున్నాయి.

## బైండోవర్ ఉల్లంఘించిన నిందితుడి అరెస్ట్.. జైలుకు తరలింపు: డీఎస్పీ



**గుడివాడ, మే 24:** కృష్ణాజిల్లాలో బైండోవర్ ఉల్లంఘించిన స్థానిక వాంబే కాలనీకి చెందిన గొల్లపల్లి పోతురాజును అరెస్ట్ చేసి జైలుకు తరలించామని గుడివాడ పట్టణ డీఎస్పీ పి. శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం గుడివాడలో డీఎస్పీ శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడుతూ.. సెక్షన్ 129(ఇ) బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఏడాది పాటు బైండోవర్‌లో అతడు ఉన్నారన్నారు. మే 15న మళ్లీ నేరానికి పాల్పడటంతో అతడిపై క్రైమ్ నం.132/2025 కింద కేసు నమోదు చేశామన్నారు. ష్యూరిటీ కింద రూ.2 లక్షల నగదు కట్టలేనని పోతురాజు సమాధానం ఇచ్చారని చెప్పారు.ఈ నేపథ్యంలో తహసీల్దార్ డిటెన్షన్ ఉత్తర్వులతో పోతు రాజును వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ అరెస్ట్ చేశారని వివరించారు. గుడివాడ సబ్ డివిజన్‌లో 444 మందిపై బైండోవర్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. బైండోవర్‌లో ఉన్నవారు నేరాలు చేస్తే జరిమానా, డిటెన్షన్, జైలు శిక్ష తప్పదని డీఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. కృష్ణా జిల్లాలో పోతురాజు తొలిసారి బైండోవర్ ఉల్లంఘించిన నిందితుడిని డీఎస్పీ వివరించారు.

# మరణించిన రైతులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మరణించిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా అంద జేయాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరీతోనే మరి కొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకు ంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ధాన్యం కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులను నిన్నటి కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో రైతులు క్వింటాల్‌కు రూ. 250 నష్టపోతున్నారని, దీనిని ఆర్అండ్ఆర్ ట్యాక్స్‌గా పరిగణించాల్సి వస్తుందని పేర్కొన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను ఘోరంగా మోసం చేస్తుందని ఆరోపించారు.రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీ రైతులను మోసం చేశాడని విమర్శి ంచారు.కేసీఆర్ హయాంలో రైతులకు రైతు బంధు పంట పంటకు వస్తుండేదని అన్నారు.కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏనాడు కరీంనగర్ రాలేదు , ధాన్యం కొనుగోలు పై రివ్యూ చేయలేదని ఆరోపించారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ పోటీల నిర్వహణపై పెట్టిన శ్రద్ధ రేవంత్ రెడ్డి రైతాంగ సమస్యలపై ఒక్క రివ్యూ చేయలేదని మండ పడ్డారు. ధాన్యం ఇంకా 50 శాతం కల్లాలోనే ఉంది. అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.మొక్క జొన్న కొనుగోలులో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.ఫ్యూచర్ సిటీపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలతో మంత్రి శ్రీధర్ బాబు ఉలిక్కి పడుతున్నాడని పేర్కొన్నారు.ఫార్మా సిటీ భూములను రేవంత్ రెడ్డి అనుచరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి స్పష్టత లేకుండా మాట్లాడు తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్ఎస్ అధికా రంలోకి వస్తుందో రాదో పీసీసీ అధ్యక్షుడు మహేశ కుమార్ గౌడ్‌కు అర్థమవుతుందని అన్నారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పోవాలా.

## విద్యుత్ వినియోగదారులందరీపై ఆర్డీఎస్-ఎస్ పిడుగు : మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులందరీ పై పెను భారం పడే పథకానికి ప్రభుత్వం అంగీకరించడం దారుణమని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేబినెట్‌లో ఆర్డీఎస్ఎస్ పథకానికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ కేంద్ర పథకాన్ని తన గొంతులో ప్రాణం ఉండగా ఒప్పుకునేది లేదని గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ అడ్డుకున్నాడని తెలిపారు. కేంద్రం ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చిన అంగీకరించలేదని వెల్లడించారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఆర్‌డీఎస్ఎస్ కింద ఇళ్లకు, వ్యవసాయ మోటార్లకు పెట్టిన స్మార్ట్ మీటర్లను అక్కడి ప్రజలు పీకేసి తగలబెడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే స్మార్ట్ మీటర్లను తెచ్చి తెలంగాణ ప్రజల నెత్తిన పెట్టాలని కేబినెట్ ఆమోదం తెలిపిందని ఆరోపించారు. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్ల వద్దనే స్మార్ట్ మీటర్లు పెడుతామని అంటూనే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పెట్టే అవకాశముందని వివరించారు.పేదలను ఉద్ధరించేందుకు ఆర్డీఎస్ఎస్ కాదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మంచినీళ్ల నల్లాలకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతారని తెలిపారు. విద్యుత్ సంస్థను ప్రైవేటీకరించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ వల్ల రైతులపై, వినియోగదారులపై పెనుభారం పడుతుందని అన్నారు.కాంగ్రెస్ ఒత్తిళ్లతో యూపీ ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్‌ను ఉపసంహరించుకోగా అదే కాంగ్రెస్ తెలంగాణలో అమలుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, రైతులు, వినియోగదారులంతా సంఘటితమై కావాలని పిలుపునిచ్చారు.

## ఎవరెస్టు మృతులు తెలుగువారే.. ఒకరు హైదరాబాద్ వాసిగా గుర్తింపు



హైదరాబాద్ : ఇటీవల ఎవరెస్టు ఎక్కి మృత్యువాత పడ్డ పర్వతారోహకులు ఇద్దరిని తెలుగువారిగా గుర్తించారు. వీరిలో ఒకరు ఏపీ వాసి కాగా, మరొకరు తెలంగాణవాసిగా వెల్లడించారు. ఈనెల 20న ఎవరెస్టు అధిరోహించి కిందకు దిగుతుండగా అనారోగ్యానికి గురై మృతి చెందారు.మృతుల్లో ఒకరు హిందూపురం ప్రాంతానికి చెందిన సందీప్ ఆరే అమెరికాలో స్థిరపడి సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నట్లు సమాచారం. మే 20న ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన సందీప్ మరుసటి రోజు తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన గతంలో కిలిమంజారో సహా పలు శిఖరాలను అధిరోహించిన అనుభవం ఉంది.మరో మృతుడు హైదరాబాద్ స్థిరపడిన యూపీకి చెందిన అరుణ్‌కుమార్ తివారీ గుర్తించారు . తివారీ ఐటీ రంగంలో పనిచేస్తూ పర్వతారోహణలో అనుభవం సంపాదించాడు. రష్యా, అమెరికా, అర్జెంటీనాల్లోని పర్వతాలను విజయవంతంగా అధిరోహించిన తివారీ ఎవరెస్టు దిగివస్తూ తీవ్ర అలసటకు గురయ్యారు. ఎత్తు ప్రభావంతో ప్రమాదం జరిగి ఉండొొచ్చని భావిస్తున్నారు. కాగా ఇద్దరిని గైడ్లు తీవ్రంగా ప్రయత్నించినా కాపాడలే కపోయినట్లు సమాచారం. మృతదేహాలను దిగువు తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి : నిరంజన్ రెడ్డి


వనపర్తి : ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. వనపర్తి మార్కెట్ యార్డులో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు సంఘీభావం తెలిపి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రోజుల తరబడి కల్లాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా కాంటా పెట్టడం లేదని మండిపడ్డారు.కండ్లముందే ధాన్యం నీటి పాలవుతుంటే రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్‌పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం అని బాధ్యతా రహి తంగా ప్రకటనలు చేశార్నారు.కేసీఆర్ హయాంలో తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజా కొని రైతులను ఆదుకున్నారురని గుర్తు చేశారు. 5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం పండింది. కానీ కొనే నాథుడేలేడన్నారు. సివిల్ సప్లైస్ అధికారి



స్టీఫెన్ రవీంద్ర అర్హతలేని ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కో మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారని, దీనిపై విచారణ చేపట్టాలన్నారు. పక్షపాతం చూపకుండా అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలన్నారు. కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుంది. 45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చింది.రైతులను గాలికి వదిలేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని మండిపడ్డారు. అక్రమార్కులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. 90శాతం ధాన్యం ఆరు పెద్ద మిల్లులకు పోతుందన్నారు. 90శాతం పాడి ఆరు పెద్ద మిల్లులకు పోతుంది విచారణ చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి, పలుస రమేష్ గౌడ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ క్రిస్వామి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాణిక్యం, ఉన్నారు.

## నారాయణఖేడ్‌లో దారుణం.. ప్రియుడితో కలిసి భర్తను చంపి, జేసీబీతో పూడ్చిపెట్టిన భార్య

సంగారెడ్డి జిల్లా : నారాయణఖేడ్ మండలం గంగాపూర్‌లో వివాహేతర సంబంధం కారణంగా జరిగిన ఒక దారుణ హత్య తీవ్ర కలకలం సృష్టించింది. స్థానిక ఆసుపత్రిలో నర్సుగా పనిచేసే కల్పన అనే మహిళ తన ప్రియుడు చింటూతో కలిసి భర్త ముత్యంరెడ్డిని అత్యంత క్రూరంగా హత్య చేసింది. అనంతరం మృతదేహాన్ని జేసీబీ సహాయంతో గ్రామ శివారులో పూడ్చిపెట్టి భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి డ్రామాలు ఆడింది. మిస్సింగ్ కేసుగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసుల విచారణలో నిందితురాలి గుట్టు రట్టయింది. హత్య జరిగిన 9 రోజుల తర్వాత మృతదేహాన్ని వెలికితీసి పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.సంగారెడ్డి జిల్లాలో మానవ సంబంధాలను మంటగలిపే ఒక ఘోర ఘటన వెలుగుచూసింది. పరాయి మగాడి మోజులో కట్టుకున్న భర్తనే కడతేర్చిందో భార్య. వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో ప్రియుడితో కలిసి భర్తను



చంపేసి శవాన్ని జేసీబీతో పూడ్చిపెట్టిన ఉదంతం నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి సంబంధించిన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి రాగా.. స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పోలీసుల కథనం ప్రకారం.. గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డికి, కల్పన అనే మహిళతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కల్పన నారాయణఖేడ్ పట్టణంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తోంది. వీరి కాపురం కొన్నాళ్ల పాటు ఎంతో సజావుగా సంతోషంగా సాగింది. అయితే ఆసుపత్రి విధులు, బయటి పరిచయాల నేపథ్యంలో కల్పనకు చింటూ అనే మరో వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా క్రమంగా వారి మధ్య వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త ఇంట్లో లేని సమయంలో, డ్యూటీ నెపంతో కల్పన తన ప్రియుడు చింటూతో రహస్యంగా కలుస్తూ ఉండేది.కొన్నాళ్లకు వీరి వ్యవహారం భర్త ముత్యంరెడ్డికి తెలిసింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. తమ విచ్చలవిడితనానికి భర్త ముత్యంరెడ్డి పెద్ద అడ్డుగోడగా మారాడని భావించిన కల్పన.. అతడిని ఎలాగైనా సరే అడ్డులేకుండా చేయాలని కంత్రీ ప్లాన్ వేసింది. ఈ ప్లాన్ ప్రకారం ఒకరోజు రాత్రి ప్రియుడు చింటూ సహాయంతో ముత్యంరెడ్డిపై దాడి చేసి అత్యంత దారుణంగా ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు అర్ధరాత్రి వేళ గ్రామ శివారులోకి మృతదేహాన్ని తరలించారు. అక్కడ ముందే ప్లాన్ చేసుకున్న ప్రకారం ఒక జేసీబీ వాహనాన్ని రప్పించి పెద్ద గొయ్యి తీయించి అందులో ముత్యంరెడ్డి శవాన్ని వేసి పూడ్చిపెట్టారు.
ఈ ఘోరం జరిగిన మరుసటి రోజు నుంచి కల్పన ఏమీ తెలియనట్లుగా కొత్త నాటకానికి తెరలేపింది. తన భర్త హఠాత్తుగా కనిపించకుండా పోయాడని బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదంటూ ఏడుస్తూ వెళ్లి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో స్వయంగా ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. అయితే కల్పన ప్రవర్తన, ఆమె ఫోన్ కాల్ డేటా పరిశీలించిన పోలీసులకు ఆమెపై తీవ్ర అనుమానం వ్యక్తమైంది. పోలీసులు తమదైన శైలిలో కల్పనను, ఆమె ప్రియుడు చింటూను అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు నిజం బయటపడింది. హత్య జరిగిన సరిగ్గా 9 రోజుల తర్వాత మృతదేహాన్ని తవ్వి బయటకు తీశారు.

## గీత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి కొప్పుల : ఈశ్వర్

ధర్మారం, మే24 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తాటి వనాలు కాలిపోయిన నేపథ్యంలో గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ధర్మారం శివారులోని సలాంద్రి సమీపాన ఉన్న తాటి వనాలు అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న ఈశ్వర్ ఆదివారం కాలిన తాటి వనాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఎకరాలలోని తాటివనాలు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం బాధాకరమన్నారు.తాటి వనాలు కాలిపోవడంతోస్థానిక గీత కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు తగిన పరిహారం అందజేసి కాలిపోయిన తాటి వనాల స్థానంలో కొత్త వనాలను పెంచాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గీత



కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉందని మాజీ సీఎం కేసీఆర్ 5 కోట్ల తాటివనాలను పెంచారని ఈశ్వర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ ధర్మారం పట్టణ తాజా మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, నాడెం శ్రీనివాస్, గాజుల రాజు, ఆవుల లత, కాంపల్లి అపర్ణ, గుజ్జేటి కనక లక్ష్మి, మార్క సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం.. భర్తను చంపి జేసీబీతో గొయ్యి తీసి పూడ్చిపెట్టిన భార్య



హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను ప్రయుడితో కలిసి హతమార్చింది. ఈ విషాదకర సంఘటన నారాయణఖేడ్ మండలం గంగాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి భార్య వివాహేతర సంబంధానికి అడ్డువ స్తాడని భావించి ప్రియుడు చింటుతో కలిసి అంతమొందించాలని భావించింది. అందులో భాగంగా ప్రియుడు, ఆమె కలిసి భర్తను చంపి జేసీబీతో గొయ్యి తీయించి మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. అనంతరం భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో 9 రోజుల తర్వాత నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

## ట్రైన్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. హైదరాబాద్ నుంచి కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

హైదరాబాద్ : జైపూర్ నగరాల మధ్య ప్రయాణించే వారి కోసం సౌత్ సెంట్రల్ రైల్వే కొత్తగా వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును తీసుకొచ్చింది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదంతో ఇప్పటివరకు ప్రత్యేక రైలుగా నడుస్తున్న ఈ సర్వీసును జూలై 24 నుంచి రెగ్యులర్ సర్వీసుగా (ట్రైన్ నెంబర్ 17079/ 17080) మార్చనున్నారు. ఈ ట్రైన్ ప్రతి శుక్రవారం హైదరాబాద్‌లో బయలుదేరి ఆదివారం జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఆదివారం జైపూర్‌లో బయలుదేరి మంగళవారం హైదరాబాద్ చేరకుంటుంది. ఈ ట్రైన్‌లో ఏసీ, స్లీపర్, జన రల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.
తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే రైల్వే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే తీపి కబురు అందించింది. ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ -- జైపూర్ -- హైదరాబాద్ నగరాల మధ్య కొత్తగా వీక్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఆమోదంతో.. ఇప్పటివరకు ఈ రూట్‌లో నడుస్తున్న ప్రత్యేక ప్యాసింజర్ ట్రైన్‌ను పూర్తిస్థాయి రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా మారుస్తూ అధికారులు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నూతన రెగ్యులర్ రైలు సేవలు రాబోయే జూలై 24వ తేదీ నుంచి ప్రయాణికులకు అధికారికంగా అందుబాటులోకి రానున్నాయని దక్షిణ మధ్య



రైల్వే ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.
హైదరాబాద్ -- జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి శుక్రవారం రాత్రి 07:50 గంటలకు హైదరాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. ఇది శనివారం రోజంతా ప్రయాణించి ఆదివారం ఉదయం 05:25 గంటలకు రాజస్థాన్ రాజధాని జైపూర్ చేరుకుంటుంది. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 17080 జైపూర్ -- హైదరాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం మధ్యాహ్నం 03:30 గంటలకు జైపూర్‌లో బయలుదేరి మంగళవారం తెల్లవారుజామున 05:00 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుంది. వారాంతపు రోజుల్లో ఈ ట్రైన్ అందుబాటులో ఉండటం వల్ల అటు ఉద్యోగులకు, ఇటు పర్యాటకులకు ఎంతో అనుకూలంగా మారనుంది.రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ముఖ్యమైన పారిశ్రామిక, ఆధ్యాత్మిక, పర్యాటక నగరాలను అనుసంధానిస్తూ ఈ రైలు మార్గాన్ని రూపొందించారు. ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, అధికారులు తెలిపారు.

## ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు.. ఓఆర్ఆర్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌లు

హైదరాబాద్ :2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ కేంద్రాలలో ఒకటిగా నిల బెట్టడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రిమండలి నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీకి ఆమోదం తెలిపింది. ఈ విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో 5 లక్షల కొత్త ఉద్యోగాలను కల్పించ ́డంతో పాటు 25 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు, జీనోమ్ వ్యాలీ విస్తరణ, రూ. 1000 కోట్ల ఇన్నోవేషన్ ఫండ్, పరిశోధన రంగాలకు తయారీ రంగంతో సమానంగా ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం ఈ పాలసీ యొక్క ముఖ్య ఉద్దేశం.భారతదేశ ఫార్మా, బయోటెక్నాలజీ రాజధానిగా వెలుగొందుతున్న తెలంగాణ.. అంతర్జాతీయ స్థాయిలో మరో భారీ మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమైంది. 2030 నాటికి ప్రపంచంలోని అత్యుత్తమ ఐదు లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా రాష్ట్రానికి స్థానం కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం సరికొత్త ప్రణాళికను ఆవిష్కరించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి మండలి అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణ నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీకి అధికారికంగా ఆమోదముద్ర వేసింది. రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ రంగం ద్వారా రాష్ట్రంలో అదనంగా 5 లక్షల నూతన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే ఈ విధానం



యొక్క ప్రధాన సంకల్పం. కేవలం ఐదేళ్లలోనే దాదాపు 25 బిలియన్ అమెరికా డాలర్ల విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా ఈ పాలసీని అత్యంత ఆకర్షణీయంగా రూపొం దించారు.ఈ నూతన విధానం ప్రకారం.. రాష్ట్రంలో వికేంద్రీకృత, సమతుల్య, పర్యావరణహిత పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 1000 నుంచి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో కూడిన పది ఫార్మా విలేజ్‌లను ప్రభుత్వం త్వరలోనే నిర్మించనుంది. ఈ విలేజ్‌లలో క్లినికల్ పరిశోధనలు, డయాగ్నస్టిక్స్, అత్యాధునిక వైద్య చికిత్సలకు అవసరమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. అలాగే ఇప్పటికే ప్రపంచ గుర్తింపు పొందిన జీనోమ్ వ్యాలీని మరో 300 ఎకరాల విస్తీర్ణానికి పెంచాలని మంత్రిమండలి నిర్ణయించింది. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. వ్యర్థాలను బయటకు వదలకుండా జీరో లిక్విడ్ డిశ్చార్జి, అభివృద్ధి చేయనున్నారు.

## తెలంగాణ రైతులకు తీపి కబురు.. అదనంగా మరో రూ.1800 కోట్లు

హైదరాబాద్ :రాష్ట్రంలో పండిన పంటల కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల ప్రయోజనాలే ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయనుంది. ఇందుకోసం మొక్కజొన్నకు ఇప్పటికే కేటాయించిన రూ. 4 వేల కోట్లకు అదనంగా మరో రూ. 1800 కోట్లను సర్కార్ కేటాయించింది. అలాగే రూ. 1100 కోట్లతో జొన్న కొనుగోళ్లకు సిద్ధమైంది. పొద్దుతిరుగుడు పంటను 25 శాతానికి మించి సేకరించాలని అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.తెలంగాణలో అన్నదాతలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం



కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రంలో పండిన వివిధ పంటల కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే రంగంలోకి దిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది మొక్కజొన్న పంట భారీగా దిగుబడి వచ్చిన నేపథ్యంలో మార్కెట్లో నిర్ణయించింది.

# వాంఖడేలో తడబడి నిలబడిన రాజస్థాన్.. ముంబై ఇండియన్స్‌కు భారీ టార్గెట్

డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తడబడి నిలబడింది. యంగ్ డైనమైట్ వైభవ్ సూర్యవంశీ ఆరు బంతుల్లో కేవలం నాలుగు పరుగులే చేసి అవుటవ్వడం రాజస్థాన్‌కు పెద్ద దెబ్బగా మారింది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు భారీ స్కోర్ చేయడంలో విఫలమయ్యారు. అయితే ఆఖర్లో జోఫ్రా ఆర్చర్‌తో పాటు లోయర్ ఆర్డర్ రాణించడంతో 200కు పైగా స్కోర్ చేసింది. పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఈ మ్యాచ్‌లో గెలిచి తీరాల్సిందే.

ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌లో అర్హత సాధించేందుకు డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలో తడబడినా ఆఖర్లో నిలబడింది. రాజస్థాన్ రాయల్స్‌కు బలమైన ఆ జట్టు ఓపెనర్లు ఈ కీలక మ్యాచ్‌లో విఫలమయ్యారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీని సింగిల్ డిజిట్‌కే ముంబై ఇండియన్స్ ప్లాన్ చేసి మరీ పెవిలియన్‌కు పంపింది. ఆఖర్లో జోఫ్రా ఆర్చర్‌తో పాటు రవీంద్ర జడేజా కూడా రాణించడంతో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 205/8 పరుగులు చేసింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే తడబడింది. ప్రతి మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిపించే వైభవ్ సూర్యవంశీ ఆరు బంతులు క్రీజులో ఉన్నప్పటికీ కనీసం ఒక్క బౌండరీ కూడా నమోదు చేయలేదు. మంచి ఫామ్‌లో ఉన్నాడు అనుకున్న యశస్వి జైస్వాల్‌ను విల్ జాక్స్ పెవిలియన్‌కు పంపాడు. దాంతో రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయిం ది. కెప్టెన్ రియాన్ పరాగ్ పవర్ ప్లే ఆఖరి ఓవర్‌లో బౌండరీలు బాదుతూ ఆఖరి బంతికి పెవిలియన్ బాట పట్టాడు. దాంతో రాజస్థాన్ రాయల్స్ పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్ 17 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 27 పరుగులు చేయగా.. వైభవ్ సూర్యవంశీ ఆరు బంతుల్లో నాలుగు, రియాన్ పరాగ్ 8 బంతుల్లో 14 పరుగులు చేసి




అవుటయ్యారు. దాంతో రాజస్థాన్ 54 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.

ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు ధృవ్ జురేల్, దాసున్ శనక కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. శనక 15 బంతుల్లో మూడు సిక్సర్లతో 29 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు అనుకున్న సమయంలో అనవసరంగా రనౌట్ అయ్యాడు. ధృవ్ జురేల్ 26 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేసి కార్బిన్ బాష్ యార్కర్‌కి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో 13 ఓవర్లలో 119/5 పరుగులు చేసింది. 15 బంతుల్లో 18 పరుగులు చేసిన డొనోవాన్ ఫెరీరా కూడా 16వ ఓవర్‌లో పెవిలియన్ బాట పట్టాడు.

టాప్ ఆర్డర్, మిడిలార్డర్ విఫలమవడంతో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్ చేయలేదని అందరూ అనుకున్నారు. కానీ.. జోఫ్రా ఆర్చర్ ముంబై బౌలర్లకు సృష్టించాడు.

# బంతితోనూ దెబ్బకొట్టిన ఆర్చర్.. పోరాడుతున్న సూర్య, జాక్స్..!



భారీ ఛేదనలో ముంబై ఇండియన్స్‌కు రాజస్థాన్ రాయల్స్ పేసర్ ఆర్చర్(2–14) చుక్కలు చూపించాడు. బ్యాటుతో 32 పరుగులు చేసిన ఈ స్పీడ్‌స్టర్ బంతితోనూ విజృంభించి తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో నమన్ ధిర్(6)ను బౌల్డ్ చేశాడు. ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. డేంజరస్ రికెల్టన్(12) బర్గర్ బౌలింగ్‌లో వైభవ్ చేతికి చిక్కాడు. వాంఖడేలో రాజస్థాన్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న ముంబై బ్యాటింగ్‌లో తడబడుతోంది. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేసిన ఆర్చర్(2–14) తర్వాతి ఓవర్లో నమన్ ధిర్(6)ను బౌల్డ్ చేసి రెండో వికెట్ అందించాడు. బర్గర్ ఓవర్లో రికెల్టన్(12)కవర్స్‌లో వైభవ్ చేతికి చిక్కగా. 24 వద్ద మూడో వికెట్ పడింది.

# ఇది కదా కెప్టెన్ ఇన్నింగ్స్ అంటే.. పంజాబ్ కోసం ప్రాణాలు పెట్టిన సర్పంచ్ సాబ్!

పంజాబ్ కింగ్స్‌ను ప్లే ఆఫ్స్ రేసులో నిలపడానికి శ్రేయాస్ అయ్యర్ పోరాడిన తీరు వర్ణనాతీతం. డూ ఆర్ డై మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై స్పెషల్ క్లాస్ ఇన్నింగ్స్‌తో సెంచరీ చేశాడు. ఆరంభంలో వికెట్లు పడినప్పుడు ఓ కెప్టెన్‌గా ఇన్నింగ్స్‌ని నిలబెట్టిన అయ్యర్.. ఆ తర్వాత వరుస సిక్సర్లతో జట్టును గెలిపించి నెట్ రన్‌రేట్‌ను మెరుగుపరిచాడు. ఈ సీజన్‌లో తొలి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకుని పంజాబ్ విజయాల్లో సర్పంచ్ సాబ్ అయ్యాడు. పంజాబ్ కింగ్స్ ని ఐపీఎల్‌లో ఓ రేంజ్‌లో నిలబెట్టింది శ్రేయాస్ అయ్యర్ . ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ట్రోఫీ అందించిన శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ వెంటనే రిలీజ్ చేసింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. అదే ఏడాది పంజాబ్‌ను ఫైనల్ వరకూ చేర్చి సర్పంచ్ సాబ్‌గా శ్రేయాస్



అయ్యర్ పేరు తెచ్చుకున్నాడు.

ఐపీఎల్ 2026లోనూ పంజాబ్ కింగ్స్ తొలి ఏడు మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడిపోలేదు. ఓటమి ఎరుగని జట్టుగా ఉన్న పంజాబ్ ఆ తర్వాత వరుసగా ఆరు ఓడి.. లక్నోపై చావో రేవో మ్యాచ్‌కి సిద్ధమైంది. ఆ మ్యాచ్‌లో ఓడిపోతే పంజాబ్ ఇంటిదారి పట్టడం ఖాయమనుకున్న సమయంలో శ్రేయాస్ అయ్యర్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టును ప్రాణాలు పెట్టి మరీ గెలిపించుకున్నాడు. లక్నో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ మూడో ఓవర్‌కే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ తొలుత ఇన్నింగ్స్‌ని నిలబెట్టి, మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. ఆ తర్వాత ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి లక్నో బౌలర్లను చెడుగుడు ఆడాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఎప్పుడైతే అవుటయ్యాడో అప్పటి నుంచి సిక్సర్ల మోత మోగించాడు. ఈ మ్యాచ్‌లో 51 బంతులు ఆడిన శ్రేయాస్ అయ్యర్ 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 101 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. విన్నింగ్ షాట్‌ని సిక్సర్‌గా మలిచిన అయ్యర్ సెంచరీతో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జట్టును గెలిపించి ప్లే ఆఫ్స్ రేసులో నిలిపాడు. శ్రేయాస్ అయ్యర్ సూపర్ క్లాస్ సెంచరీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. పంజాబ్ కింగ్స్ జెర్సీ ధరించిన ఈ రెండేళ్లలో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా ఐదు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నాడు.

# యూపీఐ ద్వారా విత్ డ్రా ప్రారంభించే ముందు.. ఉద్యోగులు తప్పనిసరిగా అప్డేట్ చేయాల్సిన 5 విషయాలు ఇవే!



ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ తన చందాదారులకు సరికొత్త డిజిటల్ అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే యూపీఐ ఆధారిత పీఎఫ్ బదిలీలు, విత్ డ్రాయల్స్ సేవలను ప్రారంభించేందుకు ఈపీఎఫ్ఓ వేగంగా అడుగులు వేస్తోంది. దీనివల్ల ఉద్యోగులు తమ పీఎఫ్ సొమ్మును నేరుగా, అత్యంత వేగంగా తమ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు. అయితే ఈ సరికొత్త సేవను ఎలాంటి అంతరాయం లేకుండా అందుకోవాలంటే ఈపీఎఫ్ఓ చందాదారులు తమ అకౌంట్లో అత్యంత కీలకమైన 5 వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే పీఎఫ్ క్లెయిమ్స్ రిజెక్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. మరి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకుందాం.

ఈపీఎఫ్ఓ తీసుకువస్తున్న ఈ కొత్త డిజిటల్ విప్లవం ద్వారా ఉద్యోగులు తమ విత్ డ్రా చేసుకోదగిన పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఆన్లైన్లో చూసుకుని, కేవలం యూపీఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా క్షణాల్లో సొమ్మును అకౌంట్లోకి తెచ్చుకోవచ్చు. కానీ, ఈ ప్రక్రియ అంతా డిజిటల్ అథెంటికేషన్ పై ఆధారపడి ఉంటుంది కాబట్టి, మీ ఖాతాలో 5 అంశాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఇప్పుడే చెక్ చేసుకోండి.

1.యూఏఎన్ యాక్టివేషన్, పాస్‌వర్డ్‌యూపీఐ సేవలు ప్రారంభం కావాడనికి ముందే మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివ్ గా ఉందో లేదో చూసుకోవాలి. చాలా మంది తమ పాస్‌వర్డులను మర్చిపోతుంటారు లేదా పాత మొబైల్ నంబర్లను మార్చకుండా వదిలేస్తుంటారు. అత్యవసరంగా డబ్బులు విత్ డ్రా చేసుకోవాలనుకున్నప్పుడు ఇబ్బంది పడకుండా ఇప్పుడే మీ యూఏఎన్ పోర్టల్‌లోకి లాగిన్ అయి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోండి.

2.ఆధార్, పాన్, పేరు వివరాలు సరిపోలాలిపీఎఫ్ క్లెయిమ్‌లు తిరస్కరణకు గురవడానికి అత్యంత ప్రధాన కారణం రికార్డులు సరిపోలకపోవడం. మీ ఆధార్ కార్డ్, పాన్ కార్డులలో ఉన్నట్లుగానే ఈపీఎఫ్ఓ రికార్డులలో కూడా మీ పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, జెండర్ వివరాలు కచ్చితంగా ఒకేలా ఉండాలి. ఏ ఒక్క అక్షరం మారినా యూపీఐ వెరిఫికేషన్ ఫెయిల్ అవుతుంది. అలాగే పాన్ కార్డు లింక్ కాకపోతే పీఎఫ్ విత్ డ్రాయల్స్ పై ఎక్కువ టీడీఎస్ కట్ అవుతుంది. 3. బ్యాంక్ ఖాతా వివరాలను జాగ్రత్తగా అప్డేట్ బ్యాంక్ ఖాతాకే వస్తాయి.

# భారత్ మ్యాచ్‌కు ప్రాధాన్యం ఇవ్వం.. ఎందుకంటే..! ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్



ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. పురుషుల జట్టైనా, మహిళల టీమైనా నువ్వానేనా అంటూ తలపడడం అభిమానులకు భలే కిక్కిస్తుంది. ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్‌లో మరోసారి దాయాదులు తాడోపేడో తేల్చుకోనున్నాయి. లీగ్ దశలో చిరకాల మ్యాచ్ గురించి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అందరూ ఊహిస్తున్నట్టు ఇండియాతో మ్యాచ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వబోవని ఫాతిమా పేర్కొంది. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా పాకిస్థాన్ జట్టు లాహోర్‌లో శిక్షణ శిబిరంలో బిజీగా ఉంది. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో జరుగనున్న మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవుతున్నారు? అని కెప్టెన్ సనా ఫాతిమాను మీడియా ప్రశ్నించగా ఆమె 'అదేం లేదు.. ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం లేదు' అని చెప్పింది. మేము ప్రపంచకప్ కోసం బాగా సన్నద్ధమయ్యాం. వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ ముఖ్యమే. టీ20 ఫార్మాట్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. అందుకని మేము ఒక మ్యాచ్ కోసం ప్రత్యేకంగా సిద్ధమవ్వడం లేదు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. దేవుడి ఆశీర్వాదంతో మేము మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం అని ఫాతిమా వెల్లడించింది. భారత్ 13సార్లుఇటీవలే స్వదేశంలో జింబాబ్వేను వైట్‌వాష్ చేసిన పాకి స్థాన్ ప్రపంచకప్ పోటీలకు ఆత్మవిశ్వాస తో రానుంది. కెప్టెన్ ఫాతిమా 15 బంతుల్లోనే వేగవంతమైన అర్ధ శతకతో రికార్డు నెలకొల్పింది .

# రేసులో రాజస్థాన్, పంజాబ్, కోల్‌కతా.. వైభవ్ చెలరేగితే మిగతా రెండు జట్లు సర్దుకోవడమే!

ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లో ఈ రోజుతో ముగియనున్నాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసులో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఉన్నాయి. పంజాబ్ 15 పాయింట్లతో ఉండగా, రాజస్థాన్ 14, కోల్‌కతా 13 పాయింట్లతో ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధిస్తే ఎవరితో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుంది. లేకపోతే రాత్రి జరిగే మ్యాచ్ వరకూ ఎదురుచూడాల్సి వస్తుంది.

మొత్తానికి ఐపీఎల్ లీగ్ స్టేజ్ చివరి ఘట్టం వచ్చేసింది. ఆఖరి రోజు వరకూ ప్లే ఆఫ్స్‌లో నాలుగో స్థానం ఖరారు కాకపోవడమే ఈ సీజన్ హైలెట్. ఐదు జట్ల నుంచి రేసులోకి మూడు జట్లే మిగిలాయి. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేట్ కాగా.. ప్లే ఆఫ్స్ రేసులో ఇప్పుడు పంజాబ్, రాజస్థాన్, కోల్‌కతా జట్లే మిగిలాయి.

ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు అడుగుపెట్టాయి. ఇందులో ఆర్సీబీ, గుజరాత్ క్వాలిఫైయర్ 1



ఆడనుండగా.. సన్‌రైజర్స్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ ఎప్పుడో ఎలిమినేట్ కాగా.. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేట్ అయ్యాయి. ఇక మిగిలింది మూడే జట్లు. ఆ మూడు జట్లలో ఒకటే నాలుగో స్థానంలో నిలవనుంది.

లక్నో సూపర్ జెయింట్స్‌పై గ్రాండ్ విక్టరీ తర్వాత పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానంలోకి వచ్చింది. అయితే, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కి వెళ్లడమా? ఇంటి దారి పట్టడమా? అనేది మాత్రం ఇవాళ జరిగే డబుల్ హెడ్డర్ మ్యాచ్‌ల మీద ఆధారపడి ఉంటుంది. మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో ముంబై – రాజస్థాన్, రాత్రి కోల్‌కతా – ఢిల్లీ జట్లు తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల ఫలితాలే పంజాబ్ భవితవ్యాన్ని తేల్చనుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ప్రస్తుతం 14 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. ముంబై ఇండియన్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ విజయం సాధిస్తే.. ఏ జట్టు మీద ఆధారపడకుండా ప్లే ఆఫ్స్‌లో అడుగ ుపెట్టనుంది. రాత్రి జరిగే కోల్‌కతా – ఢిల్లీ మ్యాచ్ కూడా నామమాత్రంగానే జరుగుతుంది. దాంతో పాటు పంజాబ్ కూడా ఇంటిదారి పడుతుంది. రాజస్థాన్ ఓడిపోతే అప్పుడు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పంజాబ్, కోల్‌కతాకి ఉంటాయి.

కోల్‌కతా నైట్ రైడర్స్ 13 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. రాత్రి జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా ఢిల్లీతో తలపడనుంది.

ఒకవేళ రాజస్థాన్ ముంబైపై ఓడిపోతే కేకేఆర్‌కు ఛాన్స్ ఉంటుంది. ఢిల్లీతో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా భారీ తేడాతో గెలిస్తేనే ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుంది. పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్ ం0.309 ఉండగా.. కోల్‌కతా నెట్ రన్‌రేట్ ం0.011గా ఉంది. దాంతో ఈ రోజు ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారనుంది.

# రాజస్థాన్‌పై రోహిత్ 200 కొట్టి పంజాబ్‌ను గెలిపిస్తాడు.. యుజ్వేంద్ర చాహల్ స్టేట్‌మెంట్


రోహిత్ శర్మ – యుజ్వేంద్ర చాహల్ బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోహిత్ – చాహల్ ఎప్పుడు కలిసినా ఓ ఫన్నీ మూమెంట్ కచ్చితంగా ఉంటుంది. అయితే, లక్నోపై విజయం తర్వాత పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానానికి వెళ్లింది. ప్లే ఆఫ్స్‌లో పంజాబ్ నిలవాలంటే ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోవాలి. దాంతో రోహిత్ శర్మ 200 కొట్టి పంజాబ్‌ను ప్లే ఆఫ్స్‌కు పంపిస్తాడంటూ చాహల్ ఫన్నీ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ప్లే ఆఫ్స్ భవితవ్యం ముంబై ఇండియన్స్ చేతుల్లో ఉంది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్ – రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ఫలితం ఆధారంగానే పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంటుందా? లేక ఇంటిదారి పడుతుందా? అనేది ఆధారపడి ఉంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కి ముందు యుజ్వేంద్ర చాహల్ చేసిన స్టేట్‌మెంట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఇకానా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. అప్పటి వరకు వరుసగా ఆరు ఓటములు



ఎదుర్కొన్న పంజాబ్ కింగ్స్.. ఈ విజయంతో ఓటముల పరంపరకు బ్రేక్ ఇచ్చింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ సెంచరీ రాణించడంతో పంజాబ్ ఘన విజయం సాధించింది. ఇదే మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్ రెండు వికెట్లు తీసుకుని మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ ఓ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. "రాజస్థాన్ రాయల్స్‌పై రోహిత్ శర్మ 200 స్కోర్ చేస్తాడని నేను అనుకుంటున్నాను. అదే సమయంలో వైభవ్ సూర్యవంశీ డకౌట్ అవ్వాలి. మేం ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై కావాలి" అంటూ చాహల్ అన్నాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోతే.. పంజాబ్ కింగ్స్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్లే ఆఫ్స్ అవకాశం ఉం టుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. 14 పాయింట్లతో రాజస్థాన్ రాయల్స్ ఐదు, 13 పాయింట్లతో కోల్‌కతా నైట్ రైడర్స్ ఏడో స్థానంలో ఉన్నాయి. డబుల్ హెడ్డర్‌లో భాగంగా ముంబై జరగనుంది.

# తప్పుడు ఫారం దాఖలు చేస్తే ఏమి జరుగుతుంది? పరిణామాలు, దానిని ఎలా సరిదిద్దాలి?

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. అయితే, తమ ఆదాయాలను సరిగ్గా లెక్క చూసుకుని సరైన ఐటీఆర్ ఫారం ఎంచుకోవాలి. ఒక వేళ పొరపాటున తప్పుడు ఐటీఆర్ ఫారం సబ్మిట్ చేస్తే ఏమి జరుగుతుంది? దాని వల్ల వచ్చే పరిణామాలు ఏముంటాయి? దానిని ఎలా సరిదిద్దాలి? అనే వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే సమయం వచ్చేసింది. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులు దాఖలు చేసే ప్రక్రియను సులభతరం చేసుకునేందుకు వీలుగా ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే ఐటీఆర్ ఫారాలను నోటిఫై చేసింది. అయితే, పన్ను రిటర్నులు ఫైల్ చేసేటప్పుడు సరైన ఐటీఆర్ ఫారం ఎంచుకోవడం అత్యంత కీలకం. ఒక వేళ మీరు మీ ఆదాయ వనరులకు సరిపోలని, తప్పుడు ఐటీఆర్ ఫారం ఎంచుకుని సబ్మిట్ చేస్తే ఏం జరుగుతుంది? ఆదాయపు పన్ను శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? ఆ తప్పులను ఎలా సరిదిద్దుకోవాలో పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఆదాయపు పన్ను శాఖ ప్రతి కేటగిరీ పన్ను



చెల్లింపుదారుల కోసం (ఉద్యోగులు, వ్యాపారస్తులు, మూలధన లాభాలు లేదా విదేశీ ఆస్తులు ఉన్నవారు) విడి విడిగా ఐటీఆర్ ఫారాలను రూపొం దించింది. ఒక వేళ మీరు పొరపాటున తప్పు ఫారం ఎంచుకుంటే అది మీ రిటర్నుల ప్రాసెసింగ్‌ను నిలిపివేయడమే కాకుండా మరికొన్ని ఇబ్బందులకు దారి తీయవచ్చు. మీరు ఆన్‌లైన్‌లో ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా దానిని పరిశీలిస్తుంది. ఫారంలో టెక్నికల్ లోపాలు ఉన్నా లేదా ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులతో సమాచారం సరిపోలకపోయినా దానిని డిఫెక్టివ్ రిటర్న్ గా పరిగణిస్తారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 (9) కింద మీకు నోటీసు పంపిస్తారు. నోటీసు వచ్చిన తర్వాత ఆ తప్పును సరిదిద్దుకోవడానికి ట్యాక్స్ పేయర్లకు సాధారమంగా 15 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. నిర్ణీత 15 రోజుల గడువులోగా సదరు లోపాన్ని సరిచేయకపోతే, మీరు అసలు ఐటీఆర్ దాఖలు చేయనట్లుగానే పరిగణిస్తారు. తప్పులు సరిదిద్దే వరకు మీ రిటర్న్ ప్రాసెస్ అవ్వదు. దీనివల్ల మీకు రావాల్సిన ట్యాక్స్ రీఫండ్లు నిలిచిపోతాయి. ఒక వేళ ఆదాయాన్ని తక్కువగా చూపినట్లు గుర్తిస్తే భవిష్యత్తులో స్క్రూటీని నోటీసులు, అదనపు పన్ను, వడ్డీ, జరిమానాలు ఎదుర్కోవాల్సి రావచ్చు. ఎలా సరిదిద్దుకోవాలి? పొరపాట్లను సరిదిద్దుకోవడానికి ఆదాయపు పన్ను శాఖ అవకాశం కల్పిస్తుంది. ఇందుకోసం రివైజ్డ్ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. సంబంధిత అసెస్మెంట్ ఇయర్ ముగిసే వరకు ఆన్‌లైన్ ఈ–ఫైలింగ్ పోర్టల్ లోకి వెళ్లి, మునుపటి రిటర్నును రివైజ్ చేసే ఆప్షన్ ను ఎంచుకోవాలి. అక్కడ సరైన ఐటీఆర్ ఫారంను ఎంపిక చేసుకుని, సరైన వివరాలతో మళ్లీ సబ్మిట్ చేయాలి.

## కామాఖ్యా దేవి ఆలయంలో సూర్య-జ్యోతిక ప్రత్యేక పూజలు.. వైరల్ అవుతున్న స్టార్ కపుల్ ఫోటోలు

కోలీవుడ్‌లో అత్యంత అభిమానాన్ని సంపాదించిన జంటల్లో సూర్య--జ్యోతిక జంటకు ప్రత్యేక స్థానం ఉంది. తెరపై తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, నిజ జీవితంలోనూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితాన్ని, కెరీర్‌ను సమతూకంగా కొనసాగిస్తూ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ కెరీర్ పరంగా కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఇటీవల సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోగా, జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'సిస్టం' సినిమా కూడా మంచి స్పందనను అందుకుంది. వరుస విజయాలతో ఫుల్ హ్యాపీగా ఉన్న ఈ జంట తాజాగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లారు.

దీనిలో భాగంగా సూర్య, జ్యోతిక కలిసి అస్సాంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్యా దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి



అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ కొన్ని ప్రత్యేక ఫోటోలకు పోజులిచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో సూర్య, జ్యోతిక ఎంతో సింపుల్‌గా, ప్రశాంతంగా కనిపించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఫోటోలను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఎవర్‌గ్రీన్ జంట", "సక్సెస్ తర్వాత దైవ దర్శనం చాలా మంచి విషయం", "ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు", "ఇదే నిజమైన పవర్ కపుల్" అంటూ చేస్తున్నారు.

## బాక్సాఫీస్ వద్ద 'దృశ్యం 3' సునామీ.. కేవలం 3 రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో మోహన్‌లాల్!

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సెన్సేషనల్ డైరెక్టర్ జీతు జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థియేటర్లలోకి వచ్చిన కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం మూడో రోజు ముగిసే సమయానికి ఈ చిత్రం గ్లోబల్ వైడ్‌గా ఏకంగా రూ. 117.17 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే కాకుండా, మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యంత వేగంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిన రెండవ సినిమాగా సరికొత్త చరిత్ర లిఖించింది.బాక్సాఫీస్ లెక్కల విషయానికి వస్తే ఇండియాలో ఈ సినిమా ఇప్పటివరకు రూ. 40.60 కోట్ల నెట్ వసూలు చేయగా, మొదటి రోజుతో పోలిస్తే శని, ఆదివారాల్లో కలెక్షన్లు భారీగా పుంజుకున్నాయి. విదేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు




బ్రహ్మరథం పడుతుండటంతో ఓవర్సీస్ మార్కెట్‌లోనే ఏకంగా రూ. 70 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఎప్పటిలాగే మలయాళ వెర్షన్ రూ. 11.65 కోట్ల నెట్ కలెక్షన్లతో టాప్‌లో నిలవగా, తెలుగు, తమిళ, కన్నడ వెర్షన్లు కూడా మంచి వసూళ్లను సాధిస్తున్నాయి. మిశ్రమ సమీక్షలు వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టిస్తుండటంతో కేరళలో దాదాపు 67% పైగా అక్యుపెన్సీతో థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి.ఈ ఘన విజయంపై మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, గడిచిన 13 ఏళ్లుగా జార్జ్‌కుట్టి కుటుంబంపై ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, నమ్మకానికి చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు.

## సెక్రటరీగా పోటీ చేసినా ఓడిపోతా.. పొలిటికల్ ఎంట్రీపై సల్మాన్ ఖాన్ కామెంట్స్!

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తాను రాజకీయాల్లోకి ఎందుకు రావడం లేదనే విషయంపై తాజాగా స్పందించాడు. ఇటీవల 'ది కపిల్ శర్మ షో'లో పాల్గొన్న సల్మాన్‌ను హోస్ట్ కపిల్ శర్మ ఒక ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. సార్, దేశంలోని చాలా రాజకీయ పార్టీలు పెద్ద పెద్ద స్టార్లను తమ పార్టీల్లోకి ఆహ్వానించి, వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయిస్తుంటాయి. దేశంలో మీకంటే ఎక్కువ పాపులారిటీ ఉన్నవారు ఎవరున్నారు? మరి మీకెప్పుడూ ఎన్నికల్లో నిలబడాల నిపించలేదా? అని ప్రశ్నించారు.

దీనికి సల్మాన్ ఖాన్ తనదైన శైలిలో మాట్లాడుతూ.. నాకు ఎన్నికల్లో పోటీ చేయాలని చాలాసార్లు అనిపిస్తుంది. కానీ ఆ తర్వాత



నేనుండే బిల్డింగ్ వైపు చూస్తాను. మా బిల్డింగ్‌లో మొత్తం ఎనిమిది ఫ్లాట్లు ఉంటే.. అందులో మూడు ఫ్లాట్లు మావే. దేశ ప్రధాని, మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సంగతి పక్కన పెడితే.. ఒకవేళ నేను మా బిల్డింగ్ సెక్రటరీ పదవికి పోటీ చేసినా ఘోరంగా ఓడిపోతాను. ఎందుకంటే నా సొంత ఇంట్లోని వాళ్లే నాకు ఆ మూడు ఓట్లు కూడా వేయరు అంటూ సల్మాన్ సరదాగా వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యులే తనను గెలవనివ్వరంటూ ఆయన చేసిన ఈ కామెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో నవ్వించాయి.ఇక సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ త్వరలోనే 'మాతృభూమి' (గతంలో 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్') అనే పవర్‌ఫుల్ వార్ డ్రామాలో కనిపించనున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో చిత్రంగద సింగ్ కథానాయికగా నటిస్తోంది. 2020 జూన్ 15న గల్వాన్ లోయలో చైనా సైనికులతో భారత జవాన్లు జరిపిన పోరాటం నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. దీనితో పాటు ప్రముఖ తెలుగు నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో, వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రాబోతున్న ఒక భారీ చిత్రంలో కూడా సల్మాన్ ఖాన్ నటించనున్నారు.

## విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్!



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేందుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు.ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

## రాయలసీమ యాసలో అఖిల్ కొత్త ప్రయోగం.. 'లెనిన్'తో భారీ హిట్‌పై ఫుల్ ఫోకస్!

అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రం ప్రత్యేకత ఏమిటంటే, కథ మొత్తం రాయలసీమ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనుండటం. ముఖ్యంగా చిత్తూరు ప్రాంత జీవనశైలి, అక్కడి పరిస్థితులు, స్థానిక సంస్కృతిని ప్రధానంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. కథలోని పాత్రల సహజత్వాన్ని ప్రేక్షకులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో దర్శకుడు యాసకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాచారం. సినిమాలో ప్రధాన పాత్రల సంభాషణలు పూర్తిగా రాయలసీమ యాసలోనే ఉండనున్నాయి.




ముఖ్యంగా అఖిల్ పాత్రకు కూడా అదే తరహా డైలాగ్ డెలివరీ ఉండబోతోందట. టీజర్‌లో అఖిల్ వాయిస్ కొంత భిన్నంగా అనిపించినా, సినిమాలో మాత్రం ఆయన స్వరానికే రాయలసీమ యాసను జోడించేలా ప్రత్యేకంగా వర్క్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో ఎక్కువగా క్లాస్, అర్బన్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించిన అఖిల్‌కు ఇది పూర్తిగా కొత్త ప్రయోగంగా భావిస్తున్నారు. రాయలసీమ యాసలో డైలాగ్స్ చెప్పడం, స్థానిక భాషా శైలిని అలవాటు చేసుకోవడం వంటి అంశాలపై అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం.

ఈ చిత్రంలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్-భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా వచ్చిందని, ముఖ్యంగా ఎమోషనల్ మరియు లవ్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. ఇక అఖిల్ ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గత చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో 'లెనిన్' ద్వారా బలమైన కంబ్యాక్ ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే సినిమా అవుట్‌పుట్ పట్ల చిత్రబృందం కూడా చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్‌తోనే సినిమాపై ఆసక్తి పెంచిన 'లెనిన్', విడుదల తర్వాత అఖిల్ కెరీర్‌లో కీలక మలుపు తీసుకురావచ్చని అభిమానులు భావిస్తున్నారు. మరి ఈ సినిమాతో లేదా అనేది చూడాలి.

## ఓటీటీలోకి ధనుష్ 'కర'.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా రూరల్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'కర' థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోపే ఓటటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకుంది. మే 28 (2026) నుండి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండబోతుంది. మమితా బైజు (మలయాళ 'ప్రేమలు' ఫేమ్) ఇందులో కథానాయికగా నటించగా.. కేఎస్ రవికుమార్, జయరామ్, సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటించారు. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1991 గల్ఫ్ వార్ నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో కరస్వామి అలియాస్ కర (ధనుష్) ఒక ప్రొఫెషనల్ దొంగ. తాను ప్రాణంగా ప్రేమించిన అనుకుంటాడు.

## కూతురితో కలిసి ఆ సినిమా చూస్తే కన్నీళ్లు ఆపుకోలేను : ప్రియాంకా చోప్రా భర్త నిక్ జోనస్

ప్రముఖ హాలీవుడ్ పాప్ సింగర్, ప్రియాంకా చోప్రా భర్త, నటుడు నిక్ జోనస్ ఒక డిస్నీ సినిమా చూసిన ప్రతిసారీ భావోద్వేగానికి గురవుతానని, తన కళ్లలో నీళ్లు తిరుగుతాయని చెప్పుకొచ్చాడు. అయితే ఆ చిత్రం మరేదో కాదు.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన యానిమేషన్ క్లాసిక్ 'ది లయన్ కింగ్' న్యూయార్క్ నగరంలో అతడు నటించిన తాజా చిత్రం 'పవర్ బల్లాడ్'మీడియా ప్రమోషన్స్‌లో నిక్ జోనస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోస్ట్ జోష్ హొరోవిట్జ్.. మిమ్మల్ని ఎప్పుడైనా బాగా కదిలించిన పాటలు లేదా సినిమాలు ఉన్నాయా? అని నిక్ జోనస్‌ను ప్రశ్నించారు .దీనికి నిక్ స్పందిస్తూ, తన నాలుగేళ్ల కుమార్తె మాల్తీ మేరీతో కలిసి చూసే విషయాలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "నా కొత్త సినిమాలో నేను లేని రెండు సన్నివేశాలు



ఉన్నాయి. ఒక తండ్రిగా అవి నా హృదయాన్ని ఎంతగానో హత్తుకున్నాయి. కుటుంబం, ఆ బంధాల గురించిన భావోద్వేగాలను అవి గుర్తు చేస్తాయి. ఇక ఇది కాకుండా, నేను ఏ సినిమా చూసి ఎక్కువ ఏడుస్తానంటే.. అది కచ్చితంగా 'ది లయన్ కింగ్' చిత్రమే. చిన్నప్పుడు నన్ను ఎంతగానో ప్రభావితం చేసి, నా వ్యక్తిత్వాన్ని మలిచిన ఇలాంటి కథలను ఇప్పుడు నా కుమార్తెతో కలిసి చూడటం, ఆ అనుభవాలను ఆమెతో పంచుకోవడం నిజంగా ఒక ప్రత్యేకమైన అనుభూతి" అని నిక్ జోనస్ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఫ్లైట్లలో ప్రయాణించేటప్పుడు సినిమాలు చూస్తూ తాను ఎప్పుడూ ఎమోషనల్ అవుతుంటానని కూడా ఆయన నవ్వుతూ చెప్పారు.

కాగా, నిక్ జోనస్ -- ప్రియాంకా చోప్రా దంపతులకు 2022లో సరోగసీ ద్వారా కుమార్తె మాల్తీ మేరీ జన్మించిన సంగతి తెలిసిందే. ఇటీవలె ప్రియాంకా చోప్రా సైతం ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొని తమ కుమార్తె పెంపకం గురించి మాట్లాడారు. మాల్తీ పెద్దదవుతున్న కొద్దీ ఆమెకు వీలైనంత వరకు సాధారణ జీవితాన్ని, ప్రైవసీని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని, లోకంలో మంచి వ్యక్తులు కూడా ఉంటారనే నమ్మకంతో ఆమె భయం లేకుండా పెరగాలని కోరుకుంటున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు.

## 'హల్లల్లల్లో'తో సోషల్ మీడియాలో పెద్ది మేనియా.. చరణ్ స్టెప్పులు, మాస్ బీట్‌తో సాంగ్ వైరల్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రమోషన్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, తొలి రెండు పాటలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచగా.. ఇప్పుడు మూడో సాంగ్ 'హల్లల్లల్లో' వచ్చి సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే వైరల్ అయిన ఈ పాట.. తాజాగా పూర్తి వీడియో విడుదల కావడంతో మెగా అభిమానుల్లో మరింత జోష్ నింపింది. భోపాల్‌లో జరిగిన 'పెద్ది కీ ఆవాజ్' ఈవెంట్‌లో ఈ పాటను గ్రాండ్‌గా లాంచ్ చేస్తారని అభిమానులు భావించారు. అయితే అక్కడ ఆడియో వెర్షన్ మాత్రమే విడుదల చేశారు. దీంతో పూర్తి వీడియో కోసం ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానులకు ఇప్పుడు మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. విడుదలైన కొద్ది సేపటికే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి



దూసుకెళ్లింది."హల్లల్లల్లో... హల్లో హల్లల్లల్లో హల్లల్లో... బావ చీర చొక్కా చిక్కడిపోవాలో..." అంటూ సాగే లిరిక్స్ యూత్‌ను బాగా ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ టచ్‌తో పాటు మాస్ ఎనర్జీని కలిపి రూపొందించిన ఈ పాటలో రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన స్టైలిష్ స్టెప్పులు, రా అండ్ రస్టిక్ లుక్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ పాటకు ప్రముఖ రచయిత అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా, గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో ప్రత్యేకమైన ఫీల్ తీసుకొచ్చారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కంపోజ్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కెమిస్ట్రీ పాటకు మరో ప్లస్ పాయింట్‌గా నిలిచింది.

ఇక 'పెద్ది' సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. 'చికిరి చికిరి', 'రయ్ రయ్ రా రా' పాటల నుంచి ట్రైలర్ వరకు ప్రతి అప్డేట్ అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా క్లైమాక్స్‌పై చిత్రబృందం పదే పదే ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు రూపొందించిన ఈ ముగింపు సన్నివేశం ప్రేక్షకులకు భారీ సర్‌ప్రైజ్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ప్రమోషన్స్ విషయంలో కూడా చిత్రబృందం ఎక్కడా తగ్గడం లేదు. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఈవెంట్లు నిర్వహిస్తూ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. బెంగళూరు,

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567